http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 20 డిసెంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5   వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై విచారణ కోసం సిట్

అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రకటన

ఔటర్‌రింగ్‌రోడ్డును ఆయాచితంగా, అప్పనంగా ఎవరికో అప్పగించారని సభలో రేవంత్ రెడ్డి ప్రకటన

టోల్ కాంట్రాక్ట్ టెండర్లపై సిట్‌తో దర్యాప్తు జరిపిస్తామని ప్రకటన

మంత్రివర్గంలో చర్చించి విధివిధానాలు రూపొందిస్తాం

"చాలా రోజుల నుంచి ఓఆర్ఆర్‌పై చర్చ జరుగుతోంది

హైదరాబాద్

ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై సిట్‌ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో ఔటర్‌రింగ్ రోడ్డు టోల్ కాంట్రాక్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఔటర్‌రింగ్ రోడ్డును ఆయాచితంగా, అప్పనంగా ఎవరికో అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. లీజ్ మీద విచారణ జరపాలని హరీశ్‌రావు కోరటం అభినందనీయమన్నారు. టెండర్లపై విచారణ జరిపేందుకు సిట్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం వెల్లడించారు. మంత్రివర్గంలో చర్చించి విధివిధానాలు రూపొందిస్తామని తెలిపారు. "చాలా రోజుల నుంచి ఓఆర్ఆర్‌పై చర్చ జరుగుతోంది. ఎన్నికల కంటే ముందు హడావుడిగా సరైన విధివిధానాలు అవలంబించకుండా టెండర్ ప్రాసెస్‌ను డీవియేట్ చేసి కొద్ది మంది వ్యక్తులకు ఆయాచిత లబ్ధి చేకూర్చడానికి ఔటర్ రింగ్‌రోడ్డును అప్పజెప్పారని సమాజమంతా, రాష్ట్రమంతా దీనిపై తీవ్ర చర్చ జరిగింది. ఔటర్‌రింగ్ రోడ్డు లీజ్ మీద విచారణ జరపాలని హరీశ్‌రావు కోరటం అభినందనీయం. ప్రధాన ప్రతిపక్షం కోరిక మేరకు ఓఆర్ఆర్ టెండర్‌కు సంబంధించి ఈ సభ సభ్యులందరి ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నా" - రేవంత్ రెడ్డి, సీఎం

**హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడానికి కారణం కాంగ్రెస్**

హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా రాణించడానికి కారణం కృష్ణా - గోదావరి నదీ జలాలు, ఓఆర్ఆర్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, హైదరాబాద్? మెట్రో రైలు, ఫార్మా, ఐటీ కంపెనీలు, శాంతి భద్రతలు కాపాడటం, మత సామరస్యం పెంపొందించడమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భాగ్యనగరం విశ్వనగరంగా ఎదుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీయేనని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వల్ల రాష్ట్ర ఆదాయం పెరిగిందన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్ర ముఖచిత్రమే మారిపోయిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హస్తం పార్టీ తీసుకున్న విధానపరమైన నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆదాయం పెరిగిందన్నారు. ఎన్నికల ముంగిట ఔటర్ రింగ్ రోడ్డును 30 సంవత్సరాల పాటు లీజుకు ఇవ్వటంపై రాష్ట్రంలో తీవ్ర చర్చ జరిగిందని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజు టెండర్లపై విచారణ జరిపించేందుకు సీఎం తెలిపారు.

# సభలో ప్లకార్డులు ప్రదర్శించొద్దు



ప్రతిపక్ష నేత ఎందుకు సభకు రావడం లేదు

వెల్‌లోకి రావడం, నినాదాలు చేయడం సరికాదు

మనం పెట్టుకున్న రూల్స్ మనమే ఉల్లంఘించడం సరికాదు

అసెంబ్లీలో విపక్షాల తీరుపై స్పీకర్ గడ్డం ప్రసాద్ అసహనం

హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాలు ఇవాళ(గురువారం) ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో విపక్షాల తీరుపై స్పీకర్ గడ్డం ప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు. సభలో చర్చ జరగకుండా అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. సభలో ప్లకార్డులు ప్రదర్శించొదని స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆదేశించారు. వెల్‌లోకి రావడం, నినాదాలు చేయడం సరికాదని స్పీకర్ సూచించారు. మనం పెట్టుకున్న రూల్స్ మనమే ఉల్లంఘించడం సరికాదని స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. సభలో ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతుంది. క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నోత్తరాల్లో మాట్లాడటంపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం తెలిపారు. హరీష్‌రావు ఏ హోదాలో అడుగుతున్నారని కోమటిరెడ్డి - మిగతా3లో



# కేటీఆర్‌పై కేసు నమోదు

ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏ1 నిందితుడిగా చేర్చిన ప్రభుత్వంఈ

ఏ2 నిందితుడిగా ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్

ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై కేసు నమోదు చేసిన ఏసీబీ

హైదరాబాద్

ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏ1గా, ఐఏఎస్ ఆఫీసర్ అరవింద్ కుమార్‌ను ఏ2గా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఓ ప్రయివేటు కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డిని కూడా నిందితుల జాబితాలో చేర్చారు ఏసీబీ అధికారులు. కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇటీవల అనుమతించిన సంగతి తెలిసిందే. గవర్నర్ అనుమతితో తదుపరి చర్యలకు కాంగ్రెస్ సర్కార్ ఉపక్రమించింది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని కేటీఆర్‌పై అభియోగం మోపారు. కేటీఆర్‌పై 4 సెక్షన్లు.. 13(1)%ూ%, 13(2)పీసీ యాక్ట్, 409, 120%దీ% కింద కేసు నమోదు చేసింది ఏసీబీ. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఫార్ములా - - మిగతా3లో

# తెలియదు, గుర్తులేదు.. అవగాహన లేదు



- కాళేశ్వరం కమిషన్ విచారణలో స్మితా సభర్వాల్
- గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన ఐఏఎస్ అధికారులు
- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌ల నిర్మాణ అనుమతులపై ఘోష్ పలు ప్రశ్నలు
- కమిషన్ ముందు హాజరైన మాజీ సీఎస్ సోమేశ్ కుమార్
- రాష్ట్రంపై ఆర్థిక భారం అనిపించలేదా?

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై అవకతవకలు జరిగాయనే విచారణలో భాగంగా ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట ఈరోజు (డిసెంబరు 19)న హాజరయ్యారు. దీనిపై స్మితా సభర్వాల్ గత ప్రభుత్వ సీఎంఓ కార్యాలయంలో పదేళ్ల పాటు కార్యదర్శిగా పనిచేస్తూ, ఏడు శాఖలను పర్యవేక్షించినట్లు కమిషన్‌కు వివరించారు. సాంకేతిక అంశాల జోలికి వెళ్లలేదని ఆయా శాఖలను సమన్వయం మాత్రం చేశానని జస్టిస్ పీసీ ఘోష్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. రాష్ట్ర క్యాబినెట్ పర్మిషన్ - మిగతా3లో



## నిరసనలు, గాయాలు, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు

- ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం
- పోటాపోటీగా నిరసనలు
- రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన
- అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం ఎంపీలు కూడా నిరసన

# కేటీఆర్‌పై అన్యాయంగా కేసు నమోదు చేశారు

- గత ప్రభుత్వ హయాంలో ఫార్ములా ఈ-కార్ రేసింగ్
- నిధుల దుర్వినియోగం జరిగిందంటున్న రేవంత్ సర్కారు
- కేసు నమోదు చేసిన ఏసీబీ... ఏ1గా కేటీఆర్
- దమ్ముంటే అసెంబ్లీలో చర్చించాలన్న హరీశ్ రావు
- నేను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం..
- భట్టి విక్రమార్కకు హరీశ్‌రావు సవాల్



హైదరాబాద్

శాసనసభలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. మెస్ ఛార్జీలు, రైతు బీమా, వ్యవసాయ యంత్ర పరికరాలకు డబ్బులు ఇవ్వలేదని నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని భట్టి విక్రమార్కకు హరీశ్‌రావు సవాల్ విసిరారు. రాష్ట్ర రుణాలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఛాలెంజ్ వేస్తున్నా.. భట్టి విక్రమార్క మాటల్లో నిజాయితీ ఎంత - మిగతా3లో

# నిరసనలు, గాయాలు, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు



పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం ఎంపీలు కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో బీజేపీ చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ వ్యవహారంపై బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు.

**పోటాపోటీ నిరసనలు**

అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడినందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఇండి కూటమి ఎంపీలు నీలపు రంగు దుస్తులు, కండువాలతో ఆందోళనకు దిగారు. అంబేద్కర్ ప్లకార్డులు పట్టుకుని అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక, ఇతర ఎంపీలు పార్లమెంటు ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి ఆందోళన నిర్వహించారు. జైభీమ్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు మకర ద్వారం వద్ద బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ఎంపీలు సైతం నిరసనకు దిగారు. అంబేద్కర్‌ను అవమానించినందుకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని ప్లకార్డులు పట్టుకుని ఆందోళన నిర్వహించారు. అంబేద్కర్‌ను అవమానించడం తగదని నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బాబాసాహెబ్‌ను గౌరవించలేదని ఆరోపించారు.

**రాహుల్ వల్లే కింద పడ్డ**

పోటాపోటీ ఆందోళనలు చేసే క్రమంలో పార్లమెంటు ఆవరణలో తీవ్ర గందరగోళం జరిగింది. ఎన్?డీఏ ఎంపీలు మకర ద్వారం వద్ద ఆందోళన కొనసాగిస్తుండగానే కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటు లోపలికి వెళ్లేందుకు యత్నించడం వల్ల తోపులాట జరిగింది. ఈ సందర్భంగా ఒడిశా బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి, యూపీలోని ఫర్రూఖాబాద్ ఎంపీ ముకేశ్? రాజ్‌పుత్ గాయపడ్డారు. ఒక ఎంపీని రాహుల్‌గాంధీ నెట్టారని ఆ ఎంపీ తనపై పడడం తాను కింద పడి గాయపడ్డానని సారంగి చెప్పారు. ముకేష్ రాజ్‌పుత్‌ను, తలకి గాయమైన సారంగినీ %=మీా% ఆసుపత్రికి తరలించారు.

**రాజ్యాంగంపై దాడి జరిగింది : రాహుల్**

తనపై అధికార పక్షం చేసిన ఆరోపణలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తోసిపుచ్చారు. తాము పార్లమెంటు లోపలికి వెళ్తుంటే బీజేపీ ఎంపీలే తమను అడ్డుకుని నెట్టేశారని, బెదిరించారని రాహుల్ చెప్పారు. మల్లికార్జున ఖర్గేను కూడా తోసివేశారని ఆ సమయంలోనే ఈ ఘటన జరిగిందన్నారు. '(గాయాల గురించి) నాకు తెలియదు. మీ కెమెరాల్లోనే ఉంది. మేము లోపలికి వెళ్లేందుకు యత్నించాం. బీజేపీ ఎంపీలు మమ్మల్ని ఆపేందుకు ప్రయత్నించి నెట్టివేశారు. మమ్మల్ని బెదిరించారు. ఖర్గేను కూడా నెట్టివేశారు. నెట్టివేసినా మాకు ఇబ్బందిలేదు. అది పార్లమెంటు లోపలికి వెళ్లే ద్వారం. లోపలికి వెళ్లే అధికారం మాకు ఉంది. కానీ బీజేపీ సభ్యులు మమ్మల్ని లోపలికి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. ప్రధానమైన విషయం ఏమిటంటే రాజ్యాంగంపై దాడి జరిగింది. అంబేద్కర్‌ను అవమానించారు' రాహుల్ గాంధీ అన్నారు.

**గాయపడిన ఎంపీలకు ప్రధాని ఫోన్**

ఆర్ఎంఎల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ ఎంపీలు ముకేశ్? రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగిలను ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేసి పరామర్శించారు. వారి ఆరోగ్యంపై వాకబు చేశారు. %=మీా% ఆసుపత్రికి వెళ్లిన కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, శివరాజ్ సింగ్ చౌహాన్ ఎంపీలు సారంగి, ముకేష్‌లను పరామర్శించారు. గాయపడిన ఎంపీలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు.

**ఐసీయూలో చికిత్స**

ఎంపీలు సారంగి, ముకేష్‌లకు %×జఖ%లో చికిత్స అందిస్తున్నట్లు ఆర్?ఎంఎల్ ఆసుపత్రి డాక్టర్ అజయ్ శుక్ల వివరించారు. ఇద్దరికీ తలపై గాయాలైనట్లు చెప్పారు. ఎంపీ సారంగికి తలపై కుట్లు వేశామన్నారు. స్పృహకోల్పోయిన స్థితిలో వచ్చిన ఎంపీ ముకేష్ రాజ్‌పుత్ చికిత్స తర్వాత స్పృహలోకి వచ్చారని వివరించారు. ఆయనకి బీపీ ఎక్కువగా ఉందని చెప్పారు. పరీక్షలు చేశామని, లక్షణాల ఆధారంగా చికిత్స కొనసాగుతోందని డాక్టర్ శుక్ల వెల్లడించారు.

**పరస్పర ఫిర్యాదులు**

పార్లమెంటు ప్రవేశద్వారం వద్ద జరిగిన తోపులాట ఘటనపై అధికార, ప్రతిపక్ష ఎంపీలు పరస్పరం ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. తొలుత ఎన్?డీఏ ఎంపీలు పార్లమెంటు ఆవరణలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీజేపీ ఎంపీలు అనురాగ్ ఠాకూర్, బన్సూరి స్వరాజ్ తదితరులు పోలీసులను కలిసి తమ పార్టీకి చెందిన ఇద్దరు ఎంపీలు ప్రతాప్ చంద్ర సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌పై రాహుల్‌గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ సభ్యులు దాడిచేసినట్లు ఆరోపించారు. ఆ తర్వాత కాంగ్రెస్ ఎంపీలు కూడా పార్లమెంటు ఆవరణలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధికార పార్టీ ఎంపీలు తమపై దాడిచేసినట్లు పేర్కొన్నారు. ఎన్?డీఏ ఎంపీల దాడిలో ఖర్గేతోపాటు మరికొందరు గాయపడినట్లు ఆరోపించారు.

# జేపీసీలో ముగ్గురు ఏపీవాళ్లు

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ఇప్పుడు జమిలి ఫీవర్ నడుస్తోంది. ఏకకాలంలో సార్వత్రిక ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలన్నదే జమిలి లక్ష్యం. ఇప్పటికే కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించింది దీనికి. పార్లమెంట్ ఉభయ సభల ముందుకు వచ్చింది జమిలి బిల్లు. అయితే ఈ బిల్లును ఆమోదించాలని భావిస్తున్న కేంద్రం సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసింది. 21 మంది లోక్సభ ఎంపీలు, పదిమంది రాజ్యసభ ఎంపీలతో సహా మొత్తం 31 మందితో జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసింది. లోక్సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుకు సంబంధించి ఈ కమిటీ పరిశీలించనుంది. అయితే ఈ 31 మంది ఎంపీల్లో .. ముగ్గురు ఏపీకి చెందిన వారు ఉండడం విశేషం. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవల్ ఈరోజు పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్నారు. ఈ కమిటీకి పిపి చౌదరి చైర్మన్గా వ్యవహరించనున్నారు. కమిటీలో ఏపీకి చెందిన బిజెపి ఎంపి సీఎం రమేష్, టిడిపికి చెందిన హరీష్ బాలయోగి, జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరీలకు అవకాశం కల్పించారు. ఇక కాంగ్రెస్ పార్టీ తరపున ప్రియాంక గాంధీ వాద్ర పేరును ప్రకటించారు. కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ కుమార్తె బన్సూరి స్వరాజ్ కు సైతం అవకాశం ఇచ్చారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ ఏక్ నాథ్ షిండే కు సైతం చోటు దక్కింది. పిపి చౌదరి (చైర్మన్), డాక్టర్ సీఎం రమేష్, బన్సూరి



స్వరాజ్, పురుషోత్తం భాయ్ రూపాల, అనురాగ్ సింగ్ ఠాకూర్, విష్ణు దయాల్ రామ్, బి.మహతాబ్, డాక్టర్ సంబిత్ పాత్ర, అనిల్ బాలుని, విష్ణు దత్ శర్మ, ప్రియాంక గాంధీ వాద్ర, మనీష్ తివారి, శుక్ దేవ్ భగత్, ధర్మేంద్ర యాదవ్, కళ్యాణ్ బెనర్జీ, టీఎం సెల్వ గణపతి, జిఎం హరీష్ బాలయోగి, సుప్రియ సూలే, డాక్టర్ శ్రీకాంత్ ఏక్ నాథ్ షిండే, చందన్ చౌహాన్, వల్లభనేని బాలశౌరి సభ్యులుగా ప్రకటించారు. తదుపరి పార్లమెంటు సమావేశాల చివరి వారంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ తమ రిపోర్టును సమర్పించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# 55 కోట్లు లెక్క గట్టిగా పట్టుకుంటోంది

**హైదరాబాద్ :** దమ్ముంటే అరెస్ట్ చేస్తే చేస్కోండి.. ఏమవుతుంది.. జైలుకెళ్లి యోగా చేసి స్లిమ్ అవుతా, ఫిట్ అయి వస్తా, పాదయాత్ర చేస్తా అంటున్నారు కేటీఆర్, నిజానికి ఆర్బీఐ అనుమతి తీసుకోకుండా మనీ ట్రాన్స్ ఫర్ చేయడం తప్పు అని మాజీ మంత్రికి తెలిసే ఇలా మాట్లాడుతున్నారా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. పైగా ఫార్ములా ఈ రేస్ లో అధికారులది ఏం తప్పు లేదు అంతా నాదే బాధ్యత అంటున్నారు. అంతే తప్ప అందులో ఎలాంటి తప్పు లేదని మాత్రం అంతే ధైర్యంగా చెప్పలేకపోతున్నారు. అప్పుడు నేనే గవర్నమెంట్, సంతకం పెట్టా.. పైసల్ రిలీజ్ చేయించా.. అయితే ఏంటి అని కేటీఆర్ ఎదురుప్రశ్నిస్తున్నారు. నిజానికి ఫార్ములా ఈ రేసింగ్ విషయంలో తప్పులు కచ్చితంగా జరిగాయి అని ఇప్పటికే చాలా మందికి అర్థమైంది. ఎందుకంటే ఆఘమేఘాల మీద ఆర్బీఐ అనుమతి లేకుండా, క్యాబినెట్ ను సంప్రదించకుండా, పైగా ఎన్నికల కోడ్ ఉండగా, 55 కోట్ల రూపాయలను ట్రాన్స్ ఫర్ చేయించారు. ఇందులో దాచడానికి ఏముందంటున్న కేటీఆర్.. ఇంత అర్జంట్ గా అదీ ఎన్నికల కోడ్ ఉండగా, ఆర్బీఐ, క్యాబినెట్ అనుమతి లేకుండా ఎందుకలా చేశావ్.. ఒక్కడివే మీదికి ఎందుకు తెచ్చుకున్నావ్ అంటే అట్నుంచి ఆన్సర్ లేదు. నిజానికి బయటి దేశపు సంస్థ, కంపెనీకి పెద్ద మొత్తంలో డబ్బులు పంపాలంటే ఆర్బీఐ అనుమతి తీసుకోవాలి. ట్యాక్స్ చెల్లించి పంపినా అందులో జరగాల్సిన ప్రాసెస్ చాలా ఉంటుంది. కానీ ఇవేవీ పట్టించుకోలేదు. ఈ విషయంలో అసలు ఏం జరిగిందన్నది బయటకు తేవాలనుకుంటోంది ప్రభుత్వం. అందుకే ఏసీబీ విచారణ కోసం గవర్నర్ అనుమతి కోరింది. తాజాగా గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇందులో మతలబులు ఏం జరిగాయో పాలకు పాలు, నీళ్లకు నీళ్లు బయట పెట్టేందుకు రెడీ అవుతోంది ప్రభుత్వం. గత కొన్ని రోజులుగా కేటీఆర్ సీన్ ఆఫ్ యాక్షన్ ప్లాన్స్ చూస్తుంటే అర్జంటుగా జైలుకు వెళ్లాలన్న తాపత్రయమే కనిపిస్తోందన్నది చూసే వారెవరికైనా అర్థమయ్యే విషయమే. ఎందుకోసం ఈ ఆరాటం అన్న ప్రశ్నలకు రకరకాల ఆన్సర్లు వస్తున్నాయిఫార్ములా ఈ రేసింగ్ పై క్యాబినెట్ అనుమతి లేదు, ఒప్పందాలు లేవు.. సింపుల్ గా నిధులను సింగిల్ సిగ్నేచర్ తో ఈఖాకి ఇచ్చి పడేశారు కేటీఆర్. కానీ ఎలాంటి ఒప్పందాలు లేకుండా ఆ సొత్తును ఆర్బీఐ అనుమతి లేకుండానే 9 కోట్ల టాక్స్ తో ఎఫ్ఈవో కి చెల్లించడం చట్ట విరుద్దం అని ప్రభుత్వం అంటోంది. ఎవరో నష్ట పోయారని అందుకు తెలంగాణ సందనను దోచిపెట్టడం ఏంటని కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం రేసింగ్ ను రద్దు చేస్తే.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పరువు పోయిందని, 700 కోట్లు నష్టమన్న వాదనను కేటీఆర్ వినిపించుకొచ్చారు. నిజానికి 2024 ఫిబ్రవరి 10న జరగాల్సిన రేస్ జరగకపోడంతో హెచ్ఎండీఏను సుమారు 200 కోట్ల నష్టాల బారి నుంచి తప్పించింది కాంగ్రెస్ సర్కార్. అయితే ఊఓఆం ఇండిపెండెంట్ బోర్డు అని, తాను వైస్ ఛైర్మన్ అని చెబుతూ.., ఎవరి అనుమతీ అక్కర్లేదంటూనే.., అరెస్ట్ గురించి కేటీఆర్ ఎందుకంత భయపడుతున్నారన్నదే అసలు పాయింట్. డిసెంబర్ 16న క్యాబినెట్ మీటింగ్ సందర్భంగా ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించారు. ఇందులో జరిగిన అవినీతిపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత ఇదే మ్యాటర్ పై మంత్రుల అభిప్రాయాన్ని కూడా సీఎం తెలుసుకున్నారు. ఈ కేసులో ఎక్కడా తప్పులకు ఆస్కారం లేకుండా, అన్నీ చట్టానికి లోబడి, చట్ట ప్రకారంగానే ముందుకెళ్లాలనుకుంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. అంతే కాదు.. ఇటీవలే సీఎం బర్త్ డే సందర్భంగా కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావొచ్చని, కావాలంటే కేక్ కట్ చేయించి.. చాయ్, ఉస్మానియా బిస్కెట్లు కూడా ఇచ్చి పంపుతానన్నారు. సో లేటెస్ట్ మ్యాటర్ ఏంటంటే.. ఏ క్షణమైనా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికే కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. ఎలాంటి ఎంక్వైరీకైనా రెడీ అని కేటీఆర్ అంటుంటే.. ఈ కేసులో ప్రభుత్వం ఎలాంటి స్టెప్ తీసుకుంటుందన్నది ఉత్కంఠగా మారుతోంది. మరోవైపు కేటీఆర్ చేసింది పెద్ద తప్పు అని, ఆయన జైలుకు వెళ్లక తప్పదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటున్నారు. కేటీఆర్ ఏడేళ్ల దాకా జైల్లోనే ఉండాల్సి వస్తుందని, ఆయన చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదంటూ అసెంబ్లీ లాబీల్లో మాట్లాడారు.

## సహజీవనం తప్పు.. సమాజానికి వ్యతిరేకం: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ:** సహజీవనం తప్పుడు విధానమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇది సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకమన్నారు. స్వలింగ సంపర్కుల వివాహాలతో.. సామాజిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆయన ఆరోపించారు. యూట్యూబ్ పోడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బ్రిటన్‌లో అతి పెద్ద సమస్య సహజీవనమే అని, పెళ్లిని వ్యతిరేకించడం పెద్ద సమస్యగా మారినట్లు ఇటీవల బ్రిటీష్ పార్లమెంట్ వెళ్లినప్పుడు అక్కడ తమకు తెలిసిందన్నారు. ఒకవేళ మీరు పెళ్లి చేసుకోకపోతే, అప్పుడు మీరెలా పిల్లల్ని కంటారని గడ్కరీ అడిగారు. ఒకవేళ పిల్లలు పుడితే, వాళ్ల భవిష్యత్తు ఏంటి ఆయన ప్రశ్నించారు. సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా వెళ్తే, అది ప్రజలపై ఎటువంటి ప్రభావం చూపుతుందని ప్రశ్నించినట్లు తెలిపారు. సమాజం తనంతటే తాను నిర్ణయాలు తీసుకుంటుందని, కానీ దేశంలో లింగ నిష్పత్తి సమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ 1500 మంది మహిళలు, 1000 మంది పురుషులు ఉంటే, అప్పుడు ఇద్దరు భార్యలకు పురుషుల అర్హులని ఆయన అన్నారు. ఆదర్శ భారత దేశంలో విడాకుల్ని బ్యాన్ చేయాలన్న దాన్ని ఆయన ఖండించారు. సహజీవనం మంచిది కాదన్నారు. సేమ్ సెక్స్ మ్యారేజ్‌ను వ్యతిరేకిస్తూ గత ఏడాది సుప్రీంకోర్టుకు చెందిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.

## విపక్ష రాష్ట్రాలపై ఒత్తిడి.. స్మార్ట్ మీటర్లపై బీజేపీ తొండాట

**బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మాత్రం వెనుకడుగు**

**గుజరాత్‌లో మంజూరైన వాటిలో 1 శాతమే ఏర్పాటు**

**పలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రారంభమే కాని వైనం**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 18 :** పాత విద్యుత్తు మీటర్ల స్థానంలో కొత్త స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేసే విషయంలో బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నది. స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేయించాలని విపక్ష రాష్ట్రాలపై బీజేపీ నేతృత్వంలోని కేంద్రం ఒత్తిడి తెస్తున్నది. ఎఫ్ఆర్‌బీఎం పరిమితులు సహా సవాలక్ష ఆంక్షలు విధిస్తున్నది. అయితే, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మాత్రం స్మార్ట్ మీటర్ల ఏర్పాటును పట్టించుకోవడం లేదు. గత మూడు దశాబ్దాలుగా బీజేపీ పాలనలో ఉన్న ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్ ఈ విషయంలో చాలా వెనుకబడి ఉంది. బీహార్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల కంటే వెనుకంజలో ఉంది. పలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనైతే ఇంత వరకు ఒక్క స్మార్ట్ మీటరు కూడా ఏర్పాటు చేయలేదు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సుష్మిత దేవ్ అడిగిన ప్రశ్నకు కేంద్రం రాజ్యసభలో ఇచ్చిన సమాధానంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.

**ప్రజా వ్యతిరేకతతో..**

డిస్కమ్‌ల సరఫరా, నిర్వహణ సామర్థ్యం పెంచేందుకు కేంద్రం 2021 జూలైలో రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్(ఆర్డీఎస్ఎస్) పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా స్మార్ట్ మీటరింగ్ నేషనల్ ప్రాజెక్ట్ (ఎస్ఎంఎన్‌పీ) చేపట్టి స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నది. స్మార్ట్ మీటర్లతో కరెంటు బిల్లులు ఎక్కువ వస్తున్నాయని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజావ్యతిరేకతకు దారి తీస్తున్నది. గుజరాత్‌లోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు పలుమార్లు రోడ్డెక్కారు. దీంతో బీజేపీ వెనకడుగు వేసింది. గుజరాత్‌కు మొత్తం 1.64 కోట్ల స్మార్ట్ మీటర్లు మంజూరు కాగా కేవలం 2.19 లక్షల మీటర్లను మాత్రమే బిగించారు. పాత మీటర్ల స్థానంలో కాకుండా కొత్త విద్యుత్తు కనెక్షన్లకే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారు. రాజస్థాన్, గోవా, మణిపూర్ లాంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనైతే స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని అసలే ప్రారంభించలేదు. కాగా, స్మార్ట్ మీటర్ల ఏర్పాటులో అస్సాం మొదటి స్థానం లో ఉండగా, ఆ తర్వాతి స్థానాల్లో బీహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఏపీ, యూపీ ఉన్నాయి. దేశవ్యాప్తంగా 19.79 కోట్ల స్మార్ట్ మీటర్లు మంజూరు కాగా నవంబర్ 29 నాటికి కేవలం 72.97 లక్షలు(3.7%) మాత్రమే ఏర్పాటయ్యాయి.

## క్యాన్సర్ కు వ్యాక్సిన్...

**మాస్కో :** మారుతున్న జీవన శైలి.. ఉరుకుల పరుగుల జీవితం.. ఆహారంలో మార్పుల కారణంగా వ్యాధులు మనల్ని చుట్టుముడుతున్నాయి. కొత్త కొత్త వైరస్‌లు పుట్టుకొస్తున్నాయి. కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతోపాటు క్యాన్సర్ చాపకింద నీరులా విస్తరిస్తోంది. ఒకప్పుడు ఇంటి పంట.. ఇంట్లో వండిన వంటను మాత్రమే తినేవారు. రసాయనాలు లేని పంటలు పండించేవారు. ఎలాంటి విషతుల్యం కాని పాలు తాగేవారు. నిల్వ చేయని మాంసం తినేవారు. దీంతో అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులు తక్కువగా వచ్చేవి. కానీ, మారుతున్న కాలంతో జీవన శైలిలోనూ మార్పులు వస్తున్నాయి. వ్యవసాయంలో రసాయనాల వినియోగం విపరీతంగా పెరిగింది. పాలను రసాయనాలతో నిల్వ చేస్తున్నారు. వాటినే మనం తాగుతున్నాం. ఇక మాసం కూడా ఫ్రీజ్ చేసి అమ్ముతున్నారు. ఇలా అన్ని ఆహార పదార్థాలు కలుషితం అవుతున్నాయి. దీంతో దీర్ఘకాలిక వ్యాధులు మనల్ని చుట్టుముడుతున్నాయి. ఇందులో క్యాన్సర్ ఒకటి. ఇటీవలి కాలంలో క్యాన్సర్ వాధితులు గణనీయంగా పెరుగుతున్నారు. వ్యాధికి అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చినా.. చాలా మంది వ్యాధితో మృతిచెందుతున్నారు. ఇందుకు కారణం.. వ్యాధిని తొలి దశలోనే గుర్తించకపోవడం. ఈ తరుణంలో వైద్యరంగంలో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. ఇందుకు రష్యా కేంద్రంగా మారింది. క్యాన్సర్‌ను నయం చేసే వ్యాక్సిన్‌ను రూపొందించింది. అంతేకాదు.. దీనిని దేశంలోని రోగులకు ఉచితంగా అందిస్తామని ప్రకటించింది. ఎంఆర్ఎన్ఏ ఆధారితంగా రూపొందించిన ఈ వ్యాక్సిన్‌ను వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామని రష్యా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తరఫున రేడియాలజీ మెడికల్ రీసెర్చ్ సెంటర్ జనరల్ డైరెక్టర్ అండ్రే కప్రిన్ ప్రకటించారు. కరోనా నుంచి రక్షణ కోసం ప్రస్తుతం ఉపయోగిస్తున్న కొన్ని టీకాలు మెసెంజర్ ఆర్ఎన్ఏ(ఎంఆర్ఎన్ఏ) పోగుల ఆధారంగా పనిచేస్తాయి. అవి కరోనా వైరస్‌ను గుర్తించేలా మానవ రోగ నిరోధక వ్యవస్థకు శిక్షణ ఇస్తాయి. అలాగే రష్యా తయారు చేసిన క్యాన్సర్ వ్యాక్సిన్ కూడా ఇదే తరహాలో పనిచేస్తుంది. ఆర్ఎన్ఏ(రిబో న్యూక్లియర్) అనేది ఒక పాలిమెరిక్ అణువు. ఇది జీవ కణజాలంలో చాలా జీవ సంబంధమైన విధులకు అవసరం. మెసెంజర్ ఆర్ఎన్ఏ పీస్‌ను వ్యాక్సిన్ ద్వారా శరీరంలోకి ప్రవేశపెడతారు. తద్వారా కణాను ఒక నిర్దిష్టమైన ప్రొటీన్‌ను ఉత్పత్తి చేయడానికి ప్రేరేపిస్తుంది.

# సభలో ప్లకార్డులు ప్రదర్శించొద్దు

మొదటిపేజీ తరువాయి

వెంకటరెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు అందరిలాగే ఎమ్మెల్యే అని.. ఎల్వోపీ లీడర్ సభకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. హరీష్ రావు ఎల్వోపి కాదు.. డిప్యూటీ లీడర్ కూడా కాదని చెప్పారు. ఆయనకు పదే పదే మాట్లాడే అవకాశం ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. హరీశ్‌రావు ఏ హోదాలో మాట్లాడుతున్నారో చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిలదీశారు.

**యుద్ధ ప్రాతిపదికన పనులు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

అన్ని ప్రాజెక్టులు పద్ధతి ప్రకారం పూర్తి చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కాస్ట్ బెనిఫిట్ రేషియో చూసుకుని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రెండేళ్లలో %ూాదీజ% టన్నెల్ పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు. స్టేషన్‌ఘన్‌పూర్ కాల్వకు రూ.120 కోట్లు, త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల



ప్రాజెక్టు భూసేకరణకు రూ.37 కోట్లు కావాల్సి ఉందని.. ఈవారంలోనే రూ.22 కోట్లు విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. %ూాదీజ% టన్నెల్ పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభం చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**ఈ బిల్లులపై చర్చ..**

అసెంబ్లీ సమావేశాలు గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి మొదట గంట సేపు ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతుంది. అనంతరం భూ భారతి (ఆర్ఓఆర్) 2024 బిల్లుపై చర్చ జరుగుతుంది. ఈ బిల్లు సభలో ఆమోదం పొందుతుంది. అలాగే ఈ రోజు మరో మూడు కీలక బిల్లులను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది తెలంగాణ మున్సిపాలిటీస్ చట్ట సవరణ బిల్లు.., జీహెచ్‌ఎంసీ చట్ట సవరణ బిల్లును సీఎం రేవంత్ రెడ్డి సభలో ప్రవేశపెడతారు. మంత్రి సీతక్క పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లును సభలో ప్రవేశపెడతారు. ఈ రెండు అంశాలపై సభలో లఘు చర్చ జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (%జవీ =వఝుత్ప్త =వ౨౨ఎ%) శాసనసభకు (%ూాంవఎఎశ్రీఎ%) గంట ముందుగానే వచ్చారు. గురువారం భూ భారతి, రైతు బరోసా తదితర అంశాలపై సభలో చర్చ ఉన్న నేపథ్యంలో పార్టీ నేతలు, అధికారులతో రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

# కేటీఆర్‌పై కేసు నమోదు

-మొదటిపేజీ తరువాయి

ఈ రేస్‌పై అసెంబ్లీలో చర్చ పెట్టాలని కేటీఆర్ కాసేపటి క్రితం అసెంబ్లీ లాబీలో డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. కానీ రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అసెంబ్లీలో చర్చకు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ రేస్‌పై అసెంబ్లీలో చర్చ పెడితే ఎవరు ఏంటో ప్రజలే నిర్ణయించుకుంటారు. రేవంత్ రెడ్డి లీకులిచ్చి రాజకీయ దుష్ప్రచారానికి పాల్పడుతున్నారు. ఫార్ములా ఈ రేస్, ఇతర స్కాములంటూ అసత్యాలను ప్రచారం చేసే కన్నా సభలో చర్చ పెడితే నిజాలు తెలుస్తాయి కదా..? చర్చ నాలుగు గోడల మధ్య కాదు దమ్ముంటే అసెంబ్లీలో చర్చ పెట్టమని డిమాండ్ చేస్తున్నాం. లీకు వీరుడు సీఎం ఇచ్చే లీకులే తప్ప నిజాలు అధికారికంగా చెప్పే దమ్ములేదు అని కేటీఆర్ అన్నారు.

ఈ ఫార్ములా రేస్‌లో విషయమే లేనప్పుడు ముందే నేను కోర్టులకు వెళ్లి ముందస్తు బెయిల్ అడగాల్సిన అవసరం లేదు. న్యాయంగా వ్యవహరించే, ప్రభుత్వ ఆరోపణలు పరిశీలిస్తే ఏ జడ్జి అయినా వేంటనే కేసు కొట్టేస్తారనే నమక్మముంది. అధికారికంగా చెప్పే దమ్ములేక కేబినెట్‌లో నాలుగు గంటల చర్చ అంటూ వార్తలు రాపిస్తున్నారు. కేబినెట్ అంటే గాసిప్ బ్యాచ్ లెక్క తయారైంది. నిజాలు చెప్పే దమ్ము లేఖ సీఎస్‌తో నోటీసులు, అనుమతులు అంటూ లీకులిస్తున్నారు అని



కేటీఆర్ పేర్కొన్నారు.

**మీడియాలో అవాస్తవాల ప్రచారం**

తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా–ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకున్నది. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్నివర్గాల మన్ననలు అందుకున్నది. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల లబ్ధి చేకూరిందని నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసింది. 2024లో మరో దఫా రేస్ జరగాల్సి ఉండగా మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే దానిని ఏకపక్షంగా రద్దు చేసింది. అప్పటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగిందనే అపోహలు సృష్టించే ప్రయత్నం మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది అని నిన్న సీఎం రేవంత్ రెడ్డికి రాసిన బహిరంగ లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

**ఒప్పందం పారదర్శకం**

నిజానికి ఫార్ములా–ఈ రేస్ ఒప్పందం అంతా పారదర్శకంగా జరిగింది. రేస్ నిర్వాహకులకు చెల్లింపులు కూడా పారదర్శకంగానే జరిగాయని ఇదివరకే నేను వివరంగా చెప్పాను. అయినా మీ ప్రభుత్వం మాత్రం దుష్ప్రచారం మానడం లేదు. రాష్ట్ర ప్రజలకు నిజాలేమిటో తెలుసుకునే హకు ఉన్నది. కనుక మీరు శాసనసభలో ఈ అంశంపై చర్చ పెట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అన్ని విషయాలు సవివరంగా రాష్ట్ర ప్రజలకు శాసనసభ వేదికగా చెప్తాం. శాసనసభ జరుగుతున్నది కనుక మీకు అనుకూలమైన రోజే ఈ చర్చను పెట్టండి. ఫార్ములా–ఈ అంశంలో ఎలాంటి అవకతవకలు కానీ, అవినీతి కానీ జరగలేదు. రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి చేసే ఈ రేసును కేవలం మీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు బలి చేశారు. దీనిపైన శాసనసభలో సవివరమైన చర్చ జరిగితే నిజానిజాలేమిటో నిగ్గుతేలుతాయి' అని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.

## ‘తెలియదు, గుర్తులేదు, అవగాహన లేదు’



-మొదటిపేజీ తరువాయి

లేకుండానే జీవోలు వచ్చాయా? అని ప్రశ్నలు సంధించగా, ఆ విషయం తనకు తెలియదని స్మిత సమాధానమిచ్చారు.

మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌ల నిర్మాణ అనుమతులు, మంత్రి మండలి సమావేశాల్లో మీ పాత్ర ఏంటి? అని ప్రశ్నించగా ఫైళ్లను పరిశీలించడం వరకే తన విధి అని ఆమె కమిషన్‌కు తెలిపారు. వివిధ శాఖలు, సీఎస్ నుంచి వచ్చే ఫైళ్లను ముఖ్యమంత్రికి క్లుప్తంగా వివరించడం తన బాధ్యత అని ఆమె వివరించారు. జస్టిస్ పీసీ ఘోష్ అడిగిన చాలా ప్రశ్నలకు స్మితా సభర్వాల్ తెలియదు, గుర్తులేదు, అవగాహన లేదు అనే సమాధానం ఇవ్వడం గమనార్హం.

**కమిషన్ ముందు హాజరైన మాజీ సీఎస్ సోమేశ్ కుమార్**

స్మితా సభర్వాల్ అనంతరం మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌ను కాళేశ్వరం కమిషన్ విచారణ చేసింది. ముఖ్యంగా మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌లకు సంబంధించిన అనుమతుల గురించి ఆయన్ను పలు ప్రశ్నలు అడిగారు. బ్యారేజ్ నిర్మాణంలో అంతా సరిగ్గానే జరిగిందా? అని సోమేశ్‌ను కమిషన్ ప్రశ్నించగా, నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ, కార్యదర్శి వాటిని పర్యవేక్షించారని సోమేశ్ కుమార్ సమాధానమిచ్చారు. ప్రాజెక్టు నిర్మాణం గురించి వార్తా పత్రికల్లో చదివేవాడినని పేర్కొన్నారు.

తాను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించక ముందే బ్యారేజ్‌ల నిర్మాణం కంప్లీట్? అయ్యిందని సోమేశ్ కుమార్ సమాధానం చెప్పారు. వాటి అనుమతులు, క్యాబినెట్ నిర్ణయించిన తీర్మానాల గురించి తనకు తెలియదని కమిషన్?కు వివరించారు. బ్యారేజీలకు సంబంధించి ఏమైనా సమస్యలు మీ దృష్టికి వచ్చాయా? అని కమిషన్ ప్రశ్నించగా, చాలా ఏళ్లు గడిచింది అని గుర్తుకు లేదని సోమేష్ కుమార్ సమాధానమివ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**రాష్ట్రంపై ఆర్థిక భారం అనిపించలేదా**

బ్యారేజీల వల్ల రాష్ట్రంపై ఆర్థిక భారం పడిందని మీకు అనిపించలేదా? అని ఘోష్? కమిషన్ ప్రశ్నించగా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఆ విషయాలను చూసుకుంటారని సోమేశ్ సమాధానమిచ్చారు. శాఖల అధిపతులే చూసుకున్నారంటే, సీఎస్‌గా మీ బాధ్యత ఏంటి? అని కమిషన్ మళ్లీ ప్రశ్న వేసింది. ఫైల్స్ పరిశీలించి లోటుపాట్లు ఉంటే సూచనలిస్తానన్న సోమేశ్‌కుమార్ జస్టిస్? పీసీ ఘోష్?కు వివరించారు. అనంతరం ప్రాజెక్టు నిర్మాణంలో క్లియరెన్స్ అయిన దస్త్రాల పైన మాత్రమే సంతకం చేసినట్లు సోమేశ్‌కుమార్ తెలిపారు. ఇతర శాఖల గురించి సోమేశ్? కుమార్? చెప్పే ప్రయత్నం చేయగా, కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల గురించి మాత్రమే చెప్పాలని జస్టిస్ పీసీ ఘోష్ ఆయనకు సూచించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీగా అవతవకలు జరిగాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్? పీసీ ఘోష్? నేతృత్వంలో కమిషన్?ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్? ప్రాజెక్టు నిర్మాణంలో పాత్రలు వహించిన ప్రభుత్వ అధికారులను విచారణకు పిలుస్తూ, పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబడుతుంది. విచారణ పూర్తి కాగానే ఆ నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. అనంతరం ప్రభుత్వం బాధ్యులపైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## కేటీఆర్‌పై అన్యాయంగా కేసు నమోదు చేశారు



-మొదటిపేజీ తరువాయి

ఉందంటే.. నేతి బీరకాయలో నెయ్యి ఎంతనో భట్టి మాటల్లో నీతి అంత ఉంది. ఉట్టిఉట్టిగా మాట్లాడట్లేదు. రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మాట్‌లో ఇస్తాను. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. నేను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు నేను సిద్ధం. ఒక వేళ ఇచ్చి ఉంటే భట్టి విక్రమార్క రాజీనామా లేఖను సీదా గవర్నర్ గారికి ఇస్తారా..? అని స్పీకర్ ద్వారా హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరము రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేండ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేండ్లలో రూ. 7 లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేండ్లలోనే రూ. 7 లక్షల కోట్లు దాటిపోతోంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ. 2.93 లక్షల కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ. 35 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడింది. కానీ కొన్ని పాత అప్పులను కూడా ఈ ప్రభుత్వం మా ఖాతాలో వేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని అప్పులను మేం చేసినట్లు చెబుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది రూ. 4.17 లక్షల కోట్ల అప్పు మాత్రమే. రూ. 4.17 లక్షల కోట్ల అప్పును రూ. 7 లక్షల కోట్ల అప్పు అని తప్పుడు ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏడాది కాలంలోనే రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేసింది. ఏడాదిలో రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేస్తే.. వచ్చే ఐదేండ్లలో ఎంత చేస్తారు..? భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ. 75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**కేటీఆర్ పై అన్యాయంగా కేసు నమోదు చేశారు: హరీశ్ రావు**

ఫార్ములా ఈ–కార్ రేసింగ్ ఈవెంట్ సందర్భంగా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ మాజీ మంత్రి కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేయడం పట్ల బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. తాజాగా, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు ఈ అంశంపై అసెంబ్లీలో మాట్లాడారు. కేటీఆర్ పై కేసు నమోదు చేయడం అన్యాయమని వ్యాఖ్యానించారు. రాష్ట్రం కోసం మంచి పనులు చేస్తే కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. “రేవంత్ రెడ్డి గానీ, ఈ ప్రభుత్వం గానీ మేమేదైనా ప్రశ్నిస్తే... మమ్మల్ని దబాయించడం, ఎంక్వైరీ పేరిట అక్రమ కేసులు పెట్టడం... ఇదే కదా మీరు చేసేది” అంటూ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ–కార్ రేసింగ్ తో హైదరాబాద్ ఇమేజ్ ను అంతర్జాతీయ స్థాయికి పెంచిన వ్యక్తి కేటీఆర్ అని కొనియాడారు. అటువంటి వ్యక్తిపై మీరు పెట్టిన కేసులో నిజం ఉందని అనుకుంటే... దమ్ముంటే ఆ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని సవాల్ విసిరారు. రాష్ట్రానికి మంచి పేరు రావాలనే కేటీఆర్ ఈ–కార్ రేసింగ్ జరపాలని నిర్ణయం తీసుకున్నారని, రేవంత్ ప్రభుత్వానికి భయం లేకపోతే ఈ శాసనసభలో రేపు గానీ, ఎల్లుండి గానీ చర్చ చేపట్టాలని అన్నారు.

## కమలానికి కొత్త ఏడాది

# కొత్త అధ్యక్షుడు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడు ఎవరన్న దానిపై పార్టీ వర్గాల్లో నెలకొన్న ఉత్కంఠకు త్వరలోనే తెరపడనుంది. పార్టీ జాతీయ నాయకత్వం.. సంక్రాంతి కల్లా రాష్ట్రానికి అధ్యక్షుడిని నియమించనున్నట్లు తెలుస్తోంది. అయితే అంతర్గత చర్చల్లో రోజుకో సీనియర్ నేత పేరు తెరపైకి వస్తున్నా.. ఎంపీగా ఉన్న బీసీ నేతకు ఎక్కువ అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ సమీకరణాలు మారితే మాత్రం అనూహ్యంగా కొత్త నేతకూ అవకాశం దక్కవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ఉన్న బీజేపీ జాతీయ నాయకత్వం మదిలో ఏముందో రాష్ట్రంలోని కీలక నేతలకు సైతం అంతు చిక్కడంలేదు. అధికార పీఠమే అంతిమ లక్ష్యమని, ఇందుకోసం అనుసరించే వ్యూహంలో వేసే ఎత్తుగడలు మాత్రం అనూహ్యంగా ఉండబోతున్నాయని బీజేపీ ముఖ్యనేత ఒకరు తెలిపారు. పార్టీలో కొంతమంది సీనియర్ నేతల మధ్య అంతర్గత విభేదాలున్నాయి. పాత, కొత్త నేతల పంచాయతీలతో రాష్ట్ర పార్టీ వ్యవహారాలు నాలుగు స్తంభాలాటగా మారాయన్న విషయం అధినాయకత్వం దృష్టికి కూడా వెళ్లిందంట. తాము అధికారంలోకి రావాలంటే ముందు పార్టీలో సమన్వయం అవసరమని భావిస్తున్న పార్టీ పెద్దలు.. ఆ దిశగా కొత్త అధ్యక్షుడికి బాధ్యతలు కట్టబెట్టాలని భావిస్తున్నారంట. అన్ని సవాళ్లను ఎదుర్కొని పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగే నేతకే ఢిల్లీ పెద్దలు పట్టం కట్టబోతోతున్నారంట.. పోరాట పటిమ, సమన్వయం చేసుకునే సమర్థతతోపాటు వయసును కూడా ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఎక్కువగా ఉందంటున్నారు. ఇందుకోసం ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు పలువురు సీనియర్ నేతల నుంచి అభిప్రాయాలు తీసుకున్న పార్టీ అధిష్ఠానం.. తాజాగా మరోసారి కొంతమంది ముఖ్యుల నుంచి అభిప్రాయాలు తీసుకుందని పార్టీవర్గాలు వెల్లడించాయి. మరోవైపు సంస్థాగత ఎన్నికలకు సంబంధించి బీజేపీ ఇప్పటికే కసరత్తు ముమ్మరం చేసింది. గత నెల 25 నుంచి ఈ ప్రక్రియను మొదలు పెట్టింది. కాగా ఈనెల 15 లోపు బూత్ కమిటీ ఎన్నికలు పూర్తి చేయాలని చూస్తోంది. అందుకు పార్టీ హైకమాండ్ ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. 15 నుంచి 20 వరకు మండల కమిటీలు కంప్లీట్ చేయాలని చూస్తోంది. ఈ ప్రక్రియ



అనంతరం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు వెళ్లేందుకు నాయకత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే పార్టీ బూత్ ల వారీగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి వరుసగా వర్క్‌షాప్‌లు నిర్వహించింది. గ్రౌండ్ నుంచి పార్టీని స్ట్రాంగ్ చేయదాంతో పాటు,. సంస్థాగత ఎన్నికల నిర్వహణ, సభ్యత్వాలు, యాక్టివ్ మెంబర్ షిప్ అంశాలపైనా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది.ఇక సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే జాతీయ, రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారులను, జిల్లాల వారీగా ఇంచార్జ్‌లను హైకమాండ్ నియమించింది. జాతీయ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా తెలంగాణకు చెందిన రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ను, రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణను నియమించింది. వారు ఇప్పటికే సంస్థాగతంగా ఎన్నికలకు కసరత్తు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితో పాటు జాతీయ అధ్యక్షుడు ఎవరవుతారనే ఉత్కంఠ కాషాయ శ్రేణుల్లో నెలకొంది. స్టేట్ ప్రెసిడెంట్ కోసం చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు రేసులో ఉన్నారు. ఎంపీల్లో రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, డీకే అరుణ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అలాగే ఎమ్మెల్యేల్లో రాజాసింగ్, పాయల్ శంకర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే కొంతమంది నేతలు పార్టీ హైకమాండ్ ఆశీస్సులు పొందాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టుగా తెలుస్తోంది.అయితే పార్టీ అధ్యక్షుడు ఎవరనే దానిపై అధిష్టానం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. దీంతో హైకమాండ్ నిర్ణయానికి అనుగుణంగానే సంస్థాగత ఎన్నికలు జరిగుతున్నాయనే చర్చ ఆ పార్టీలో జరుగుతోంది. పార్టీ డిసైడ్ చేసిన నేతకే మద్దతు తెలిపి లాంఛనంగా ఎన్నుకుంటారనే టాక్ సైతం వినిపిస్తోంది. అధ్యక్షుడు ఎవరనే నిర్ణయం జరిగిపోవడంతో.. ఇక ఆ పేరు చుట్టూనే ఎన్నిక హడావుడి కొనసాగనుంది. అభ్యర్థి ఈటల రాజేందరే అంటున్నారు. అయితే పార్టీ డిసైడ్ చేసింది ఎవరిని అనేది కాషాయశ్రేణుల్లో సస్పెన్స్‌గా మారిందంట.

## సంపాదకీయం

# వలస కార్మికులకు ఏది భరోసా?

ఎక్కడ నుంచో వచ్చి పని చేస్తున్న తమకు హక్కూ, చట్టమూ వుందని తెలీక కాంట్రాక్టర్ ఇచ్చిన కూలి తీసుకోవడం తప్ప ఎదిరించడంలేదు. చేయమన్నంత కాలం పని చేయడమే తప్ప పని గంటల లెక్క వారికి తెలీదు. ఇచ్చినంత పుచ్చుకోవడమేగానీ ఇంత తక్కువ ఇచ్చారేమని అడిగే ధైర్యమూ వారికి లేదు. ఇంటికి వెళ్లకూడదంటే బాధతో పని చేయడమే తప్ప ఎందుకు పంపరని ప్రశ్నించడంలేదు. ఎక్కడ పనిచేయాలని చెబితే అక్కడ పనిచేయడమే తప్ప అది ప్రమాదకర ప్రదేశమని, ఏ చిన్న ప్రమాదం జరిగినా తాను చనిపోతానని ఏ కోశానా అనుకోడు. ఇదంతా తన కుటుంబాన్ని పోషించుకోవడానికి చేస్తున్న పనిగానే వలస కార్మికుడు భావిస్తున్నాడు. ఇదే పరిశ్రమాధిపతులకు, లేబర్ కాంట్రాక్టర్లకు ఒక వరంగా మారింది. వలస కార్మికులను మోసగించడానికి ఇదొక అస్త్రమైంది. విద్యార్హతలు కల్గిన వారికి ఎక్కువ జీతం ఇవ్వాల్సి వస్తుందని, తక్కువ జీతానికి పనిచేస్తున్న వలస కార్మికులను ప్రమాదకర ప్రదేశాల్లో పెట్టుకొని పనిచేయించడంతో ప్రతీ ప్రమాదంలోనూ వీరు చనిపోవడమో, తీవ్రంగా గాయపడ్డమో జరుగుతోంది. అచ్యుతాపురం సెజ్‌లోని అసెన్షియా, సీనర్జిన్ కంపెనీ, వివిధ పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల్లో చనిపోయిన, గాయపడినవారు ఎక్కువ మంది వలస కార్మికులే. యజమానులు ఏ పరిహారం చెల్లించకుండా, వైద్యం చేయించకుండానే వారిని సొంత ప్రాంతాలకు పంపిస్తున్న ఘటనలున్నాయి. సిఐటియు జోక్యం చేసుకున్న చోట బాధిత వలస కార్మిక కుటుంబాలకు కొంత న్యాయం జరుగుతున్నా, బయటకు తెలీని ప్రమాదాల్లో వారు తీవ్రంగా నష్టపోతున్నారు. మృత దేహాలను, క్షతగాత్రులను రహస్యంగా సొంత ప్రాంతాలకు పంపిస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ (జెఎన్‌పిసి), అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా, ఇతర పరిశ్రమలు, హెటిరో, డెక్కన్ కెమికల్ పరిశ్రమలోనూ, ఎన్ఎఒబి నిర్మాణంలోనూ జరిగిన ప్రమాదాల్లో ప్రాథమిక వైద్యం చేయించకుండానే ఇళ్లకు పంపిన విషాదకరమైన పరిస్థితులున్నాయి. అస్సాం, బీహార్, చత్తీస్‌గఢ్, జార?ండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి ఎక్కువ మంది వలస కార్మికులు ఇక్కడ వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్నారు. వీరికి పని, వేతన భద్రత లేదు. కనీస సదుపాయాల్లేని జైలు కంటే ఘోరమైన చీకటి రేకుల షెడ్లలో బంధించినట్లు వలస కార్మికులను పెడుతున్నారు. మంచినీటి సదుపాయం, మరుగుదొడ్ల సౌకర్యం వీరికి వుండదు. రాత్రి డ్యూటీ చేసుకొని నిద్ర పోదామన్నా సరైన వసతి లేదు. పరిశ్రమల్లోనే కాదు, ప్రమాదకరమైన, కఠినమైన నిర్మాణ పనుల్లోనూ వలస కార్మికులు వున్నారు. ఎన్ఎఒబి నిర్మాణ పనుల్లో స్థానిక నిర్వాసిత, ప్రభావిత గ్రామాలకు చెందిన 371 మంది వుండగా, ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు దాదాపు నాలుగు వేల మంది వున్నారు. ప్రతీ 20 మంది కార్మికులలో ఒకరు వలస కార్మికుడు అని అంచనా. దేశంలో వలస కార్మికుల ఆకలి కేకలు, మరణాల వార్తలు పదే పదే వస్తున్నాయని.. వారికి సాయం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు చేపట్టాయని సుప్రీంకోర్టు పలుసార్లు ప్రశ్నించింది. కోవిడ్ సందర్భంలో తమ సొంత ప్రాంతాలకు వెళ్లడానికి వలస కార్మికులు పడ్డ కష్టాలపై సుప్రీంకోర్టు చలించిపోయింది. "స్వస్థలాలకు వెళ్లాలని ప్రయత్నిస్తున్న వలస కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలు మాకు ఆందోళన కలిగిస్తున్నాయి. వారికి రిజిస్ట్రేషన్, రవాణా, ఆహారం, తాగునీరు అందించడంలో పలు లోపాలను మేం గుర్తించాం" అని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు వలస కార్మికుల బతుకుల్లో ఏ మార్పూ లేదు. ఏ సదుపాయాలూ వారు పొందడంలేదు. వలస కార్మికుల చట్టం 1979 ప్రకారం వారికున్న హక్కులేవీ అమలుచేయడంలేదు. వలస కార్మికులను పనిలో నియమించుకొనే కాంట్రాక్టర్లు లైసెన్సులు పొందాలన్న నిబంధన సరిగా పాటించడంలేదు. పాటించిన కొంతమంది కాంట్రాక్టర్లు వారికి నివాసిత ప్రాంతాల్లో కనీస వసతులు కల్పించడంలేదు. వలస కార్మికుల నుంచి కమీషన్ పొందడంపై వున్న శ్రద్ధ, వారి బాగోగులపై వుండడంలేదు. కుటుంబాలకు విద్య, వైద్య సదుపాయం కల్పించాలన్న నిబంధన అమలుచేయడంలేదు. ప్రయాణ చార్జీలు ఇవ్వడం లేదు. సెలవులు సరిగా ఇవ్వరు. కనీస వేతనాలు చెల్లించరు. అత్యవసర పరిస్థితుల్లో ఇళ్లకు వెళ్లాలన్నా పంపించరు. వలస కార్మికుల చట్టం 1979 కార్మికుల హక్కులను, ప్రయోజనాలను పరిరక్షించే అతి ముఖ్యమైన చట్టం. యజమానుల దోపిడి నుంచి రక్షించే చట్టం ఇది. వలస కార్మికుడిని పనిలో పెట్టుకొనేముందు ప్రతీ కాంట్రాక్టర్ తప్పనిసరిగా సంబంధిత అధికారి నుంచి లైసెన్స్ పొందాల్సి వుంది. వలస కార్మికులను గుర్తించి, వారి ప్రాంతాలను నోటిఫై చేసే బాధ్యతను కార్మికశాఖ తీసుకోవడంలేదు. ఏ వివరాలనూ గుర్తించడంలేదు. ఏ వర్కర్ ఎక్కడ నుంచి ఎప్పుడొచ్చాడో, ఏ పరిశ్రమలో ఎంతమంది వలస కార్మికులు ఏ పని చేస్తున్నారో సమాచారం సేకరించరు. వారికి కనీస సదుపాయాలు, వసతులు లభిస్తున్నాయో లేదోనన్న స్థానిక పరిశీలన అసలే లేదు. కనీస వేతనాల చట్టం 1948 నిబంధనల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వలస కార్మికులకు షెడ్యూల్ ఉద్యోగులతో సహా వేతనాలు సవరించాల్సి వుంది. వలస కార్మిక చట్టంలోని సెక్షన్ 13 ప్రకారం అంతర్రాష్ట్ర వలస కార్మికులకు కనీస వేతనాల చట్టం 1948 సెక్షన్ 41 ప్రకారం నిర్ణయించిన వేతనాల కంటే తక్కువ చెల్లించకూడదు. పని, నివాసిత ప్రాంతాల్లో వలస కార్మికులపై ఎటువంటి దౌర్జన్యాలకు పాల్పడకుండా తగిన రక్షణ చట్టాలున్నాయి. అయితే, సరళీకరణ నేపథ్యంలో పరాయీకరణ పెరిగింది. యాజమానులు తమ దోపిడీని మరింత విస్తృతం చేసుకోవడానికి వలస కార్మికులతో రాత్రి, పగలు అత్యధిక గంటలు పని చేయిస్తున్నారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వలస కార్మికుల చట్టాల అమలుపై శ్రద్ధ పెట్టడం లేదు. యాజమాన్యానికి అనుకూలమైన విధానాలు, చట్టాలను తీసుకొచ్చాయి. దీంతో అవి దేశంలో 4.14 కోట్లకు పైగా వున్న వలస కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకొనే అమానవీయ పద్ధతులను అనుసరిస్తున్నాయి. ప్రధానంగా సెజ్‌లలో కార్మిక సంఘాలు పెట్టుకొనే అవకాశం లేకపోవడంతో కాంట్రాక్టర్లు, యజమానులకు వలస కార్మికులను దోపిడీ చేయడం, మోసగించడం మరింత సులభమైంది. అయితే, కేరళలో సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం వలస కార్మికులను అతిథి కార్మికులుగా గుర్తించి ప్రత్యేక చట్టాలు చేసింది. కనీస వేతనాలు అమలు చేస్తోంది. సంక్షేమ పథకాలు వర్తింపజేస్తోంది. ఈ తరహా రక్షణ మిగిలిన రాష్ట్రాల్లో చేయాల్సిన అవసరముంది. మన రాష్ట్రంలో వలస కార్మికులకు పని ప్రాంతంలో రక్షణకు ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి. సొంత రాష్ట్ర ప్రజల వలె ఉచిత వైద్యం, ఉచిత రేషన్ సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వ పథకాలు అందజేయాలి. పిల్లలకు ఉచిత విద్య అందించాలి. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వలస కార్మికులను గుర్తించి ప్రభుత్వ వెబ్‌సైట్లో వారి వివరాలు నమోదు చేయాలి. వారికి స్థానికంగా ఏ సమస్య వచ్చినా పరిష్కరించే లైజనింగ్ అధికారిని నియమించాలి. స్థానిక ప్రాంతాల్లో ఉపాధి లేక కుటుంబ పోషణ కోసం వేర్వేరు ప్రాంతాల్లో పని చేసే వలస కార్మికులను మనుషులుగా గుర్తించాలి. అన్ని రక్షణలూ వారికి కల్పించాలి.

# అర్థంలేని పన్నులు అమెరికాకే నష్టం!

## అమెరికా 'ఘనత' ఆసియాకు ఘాతం



పచ్చి మతవాద పెట్టుబడిదారుల సామ్రాజ్యవాద పిచ్చి కుదరదు. వాళ్ళే వాణిజ్యవేత్తలైతే తమ కోసం, తమ తాబేదారుల కోసం వారి దోపిడీకి హద్దుండదు. అందుకు మిత్ర అమిత్ర దేశాలను కట్టడి చేస్తారు. స్వదేశ ప్రజల ఇక్కట్లనూ లెక్క చేయరు. పాత ఘనతను తిరిగి తెస్తామని మాయమాటలు చెప్తారు. నేటి అంతర్జాతీయ సమాజంలో ఈ గుణగణాల కలహ చక్రవర్తి డొనాల్డ్ ట్రంప్. అధ్యక్షునిగా ఎన్నికైన ట్రంప్ 25 నవంబర్ 2024 న సోషల్ మీడియాలో తన ఎన్నిక వాగ్దానాలను పునరుద్ఘాటించారు. కుర్చీనెక్కిన తొలి రోజే మెక్సికో, కెనడా, చైనాల నుండి వచ్చే వస్తువులపై భారీగా పన్నులు పెంచుతానన్నారు. దిగుమతులపై కొత్త సుంకాల విధింపుకు, ఆసియాలో అతిపెద్ద వ్యాపార భాగస్వాములతో సంబంధాన్ని మార్చుకుంటానని, అది వారి ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావాలను కలిగించగలదని ట్రంప్ ఎన్నికల ప్రచారంలో ప్రతిజ్ఞ చేశాడు. రాబోయే పరిణామాలు అనిశ్చితం. అయినా తమ ఆర్థికాభివృద్ధికి అమెరికాకు అమ్మకాలపై ఆధారపడే ఆసియా దేశాలను దిగుమతి వస్తువులపై పెంచే పన్నులు దెబ్బతీస్తాయి. 2023లో అమెరికాకు అతి పెద్ద పది ఎగుమతి ఆసియా దేశాలు: 1. చైనా మొత్తం ఎగుమతులు 3.38 లక్షల కోట్ల డాలర్లు. అందులో అమెరికాకు 50,120 కోట్ల డాలర్లతో 14.8% 2. జపాన్ ఎగుమతులు 717,90 కోట్ల డాలర్లు. అమెరికాకు 14,510 కోట్ల డాలర్లతో 20.2% 3. దక్షిణ కొరియా ఎగుమతులు 63,220 కోట్ల డాలర్లు. అమెరికాకు 11,630 కోట్ల డాలర్లతో 18.4% 4. వియత్నాం ఎగుమతులు 35,470 కోట్ల డాలర్లు. అమెరికాకు 9,700 కోట్ల డాలర్లతో 27.4% 5. తైవాన్ ఎగుమతులు 43,240 కోట్ల డాలర్లు. అమెరికాకు 7,620 కోట్ల డాలర్లతో 17.6% 6. థాయిలాండ్ ఎగుమతులు 28,510 కోట్ల డాలర్లు. అమెరికాకు 4,850 కోట్ల డాలర్లతో 17% 7. మలేసియా ఎగుమతులు 31,260 కోట్ల డాలర్లు. అమెరికాకు 3,550 కోట్ల డాలర్లతో 11.3% 8. సింగపూర్ ఎగుమతులు 47,530 కోట్ల డాలర్లు. అమెరికాకు 4,490 కోట్ల డాలర్లతో 9.5% 9. ఇండియా ఎగుమతులు 43,140 కోట్ల డాలర్లు. అమెరికాకు 7,580 కోట్ల డాలర్లతో 17.6% 10. ఇండోనేసియా ఎగుమతులు 25,880 కోట్ల డాలర్లు. అమెరికాకు 2,320 కోట్ల డాలర్లతో 9%. చైనా వస్తువులపై ట్రంప్ విధించబోయే అధిక సుంకాలతో పరిశ్రమలు చైనా నుండి ప్రక్క దేశాలకు మారే అవకాశం ఉంది. దీంతో ఇతర ఆగ్నేయాసియా దేశాలకు లాభం చేకూరగలదు. ట్రంప్ పన్నులను నివారించడానికి కొన్ని దేశాలు తమ ఉత్పత్తిని బాగా తగ్గించవచ్చు. చైనా, కంబోడియా, వియత్నాం, మెక్సికో, బ్రెజిల్ ఇలా తగ్గించనున్నట్లు ప్రకటించాయి. లేదా ప్రోత్సాహకాలను కల్పించే ఇతర దేశాలకు తమ పరిశ్రమలను తరలించవచ్చు. అమెరికా 2023లో, చైనా, వియత్నాం, థాయ్‌లాండ్, ఇండియా, జపాన్‌ల నుండి ఎగుమతులలో ప్రథమ స్థానంలో, దక్షిణ కొరియా, ఇండోనేసియాల నుండి రెండవ స్థానంలో, మలేసియా, సింగపూర్‌లతో మూడవ స్థానంలో ఉంది. అత్యధికంగా మెక్సికో నుండి తర్వాత ఎక్కువగా చైనా, కెనడాల నుండి దిగుమతి చేసుకుంది. అమెరికా వస్తువులను పొందే మొదటి 10 దేశాలలో 6 ఆసియా దేశాలు. అమెరికా దిగుమతుల్లో వాటి శాతం 32. అనేక ఆసియా దేశాలతో అమెరికా వాణిజ్య లోటులో ఉన్నందున వస్తు సరఫరా పరస్పరం కాదు. అంటే అమెరికా ఆ దేశాలకు ఎగుమతి చేసే దానికంటే ఎక్కువ దిగుమతి చేసుకుంటుంది. 2024 మొదటి 9 నెలల్లో అమెరికా పెద్ద వాణిజ్య లోటు చైనాతో, తర్వాత మెక్సికో, వియత్నాంలతో ఉంది. వియత్నాంతో 9,060 కోట్ల డాలర్ల లోటు ఉంది. జపాన్, దక్షిణ కొరియాలతో వాణిజ్య లోటు మొదటి 10 స్థానాల్లో ఉంది. గత ఏడాది కాలంలో చైనా వస్తువుల దిగుమతి తగ్గించడంతో చైనాతో వాణిజ్య లోటు తగ్గింది. థాయ్‌లాండ్ వంటి దేశాలతో లోటు పెరుగుతోంది. వాణిజ్య లోటును తగ్గించడానికి దిగుమతులపై సుంకాలను పెంచాలనుకుంటున్నట్లు ట్రంప్ చెప్పారు. అయితే అతని పన్నుల పెంపును అమెరికన్లు చెల్లించవలసివస్తుందని ఆర్థికవేత్తలు హెచ్చరించారు. పెరిగిన దిగుమతుల ఖర్చులను కంపెనీలు వినియోగదారులకు బదిలీ చేయడం వల్ల స్వదేశంలో ధరలు పెరుగుతాయి. దిగుమతి పన్నుల ఖర్చులను వినియోగదారునిపై వేస్తామని ఆటోజోన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఫిలిప్ డేనియెల్ తెలిపారు. ఇప్పటికే అమెరికాలో ద్రవ్యోల్బణం పెరిగింది. ట్రంప్ వలస జీవులపై కక్ష సాధింపునకు దిగనున్నారు. అమెరికా రాజకీయాలలో తలదూర్చకుండా, పాలన, విదేశీ విధానాలను ప్రశ్నించకుండా రెండు మూడు ఉద్యోగాలతో వెట్టిచాకిరి చేస్తూ, పొదుపు జీవితాలతో అటు అమెరికా, ఇటు స్వదేశీ ఆర్థిక వ్యవస్థల బలోపేతానికి పాటు పడుతున్నవారు వలసజీవులు. ఆయన అర్థంలేని పంతాలకుపోతే అమెరికాకే నష్టం. సొంత ప్రజల కష్టాలూ పెరుగుతాయి. ఇప్పుడు ఆయన అమెరికా అధ్యక్షతను ఆహ్వానించిన విదేశీ పాలకులే రేపు ట్రంప్‌ను వ్యతిరేకించ గలరు.

# సాంప్రదాయ నృత్యకళాకారిణి



యామినీ కృష్ణమూర్తి. నాట్య కళతో పెనవేసుకున్న ఈ పేరు వినని భారతీయులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ మూడు సొంతం చేసుకున్న ప్రతిభా శాలి. నాట్య కళా రీతు లైన భరత నాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలలో పరి పూర్ణత్వం సాధించిన ప్రముఖ నాట్య శాస్త్ర కోవిదు రాలు. దేశ విదేశాల్లో వేలాది నాట్య ప్రదర్శనలు ఇవ్వడమే కాక, విదేశాల్లో కూచిపూడి నాట్యానికి మిగుల ప్రచారం కల్పించిన ప్రతిభాశాలి. వివిధ రకాల నృత్యాలను కళా పూర్ణులైన గురువుల వద్ద ఎంత నేర్చుకున్నా, తనదంటూ ప్రత్యేక ఒరవడి, బాణీని ఏర్పరకుని ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ప్రదర్శించేది ఏ నాట్య రకమైనా, ఒకదాని కొకటి మేళవింపు కాకుండా, సాంప్రదాయ పద్దతులను అతిక్ర మించకుండా, నృత్య రీతులను కలగాపులగం చేయకుండా ప్రదర్శించడం ఆమెకే సొంతం. అంతర్జాతీయ స్థాయిలో కూచిపూడి నర్తనానికి ఖ్యాతి రావడానికి చాలా కాలం ముందే ఈమె అమెరికా, ఐరోపా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేషియా, బ్యాంకాక్, సింగపూర్, బర్మా ఇత్యాది ఎన్నోదేశాలు పర్యటించి ఆయా చోట్ల నృత్య ప్రదర్శనలిచ్చి, భారతీయ నాట్య గొప్ప తనాన్ని చాటి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా, మదనపల్లిలో 1940 డిసెంబరు 20న జన్మించిన ఆమె కుటుంబంతో పాటు తమిళనాడు లోని చిదంబరంలో స్థిరపడింది. ఆమె పూర్తి పేరు యామినీ పూర్ణతిలకం. తన తండ్రి ప్రోత్సాహంతో తన 5వ ఏట చెన్నైలోని రుక్మిణీదేవి అరండేల్ కళాక్షేత్రంలో భరత నాట్యము నేర్చుకోవడము ప్రారంభించింది. భరత నాట్యంలో ఈమె గురువులు కాంచీపురం ఎల్లప్ప పిళ్ళై, చొక్కలింగం పిళ్లై, బాలసరస్వతి, తంజావూర్ కిట్టప్ప, దండాయుధ పాణి, మైలాపూర్ గౌరి అమ్మ మొదలైనవారు. ఈమె వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి, పసుమర్తి వేణుగోపాల కృష్ణశర్మ వంటి వారి వద్ద కూచిపూడి నేర్చింది. పంకజ చరణ్‌దాస్, కేలూచరణ్ మహాపాత్రల వద్ద ఒడిస్సీ నేర్చుకొన్నది. ఎం.డి.రామనాథన్ దగ్గర కర్ణాటక సంగీతం, కల్పక్కం స్వామినాథన్ దగ్గర వీణ నేర్చుకొంది. కర్ణాటక సంగీతం కూడా నేర్చుకుని పాటపాడ్నుతూ, భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో ప్రావీణ్యం సంపాదించి, యామిని 1957లోతన 17వ యేట చెన్నైలో 1957వ సంవత్సరంలో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చింది. అప్పటి నుంచి వేలాదిగా ప్రదర్శనలిచ్చి దేశ, విదేశాల్లో పేరు పొందినది. 20సంవత్సరాల వయసు వచ్చే సమయానికి ఈమె ఒక ప్రతిభావంతురాలైన నర్తకిగా గుర్తింపు పొంది, తన మకామును ఢిల్లీకి మార్చింది. దేవులపల్లి కృష్ణశాస్త్రి ఆకాశవాణి కోసం రచించిన క్షీరసాగర మధన" నృత్య రూపకాన్ని కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో, మొదటి సారి యామినీ కృష్ణమూర్తి "విశ్వమోహిని" పాత్రలో, ధన్వంతరి, మహావిష్ణువు పాత్రల్లో వేదాంతం సత్యనారాయణ శర్మ నటించి ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. భామాకలాపం"లో సత్యభామగా అవతరించే వైఖరి, "మండూక శబ్దం"లో కృష్ణదేవరాయల ప్రశస్తిని లీలగా చూపే అభినయం, భంగిమల్లోని ఠీవి, ఔచిత్యం, "సింహాసనస్థితే" శ్లోకంలో దేవిని కళ్ళకు కట్టిస్తూ పట్టే భంగిమలు, "కృష్ణశబ్దం"లో భావతీవ్రత, లాలిత్యం, వైవిధ్యం ఈమె ప్రతిభకు తార్కాణాలు. వేదాలకు కొన్ని పసందైన జతులతో ఈమె కూర్చిన నృత్యం ఈమె పాండిత్యానికి ఉదాహరణ. కూచిపూడి నృత్యానికి సంబంధించి డీవీడీలు విడుదల చేసింది. తన నృత్యప్రస్థానాన్ని "రేణుకా ఖాండేకర్" సహకారంతో "ఎ ప్యాషన్ ఆఫ్ డాన్స్" పేరుతో పుస్తకంగా రాసింది. "నృత్యమూర్తి" సీరియల్‌ను పదమూడు భాగాలుగా ఆమె రూపొందించి దూరదర్శన్‌లో ప్రసారం చేసింది. మన సంస్కృతీ వైభవానికి గోపురమై నర్తనశిల్పాల ఆధారంగా, స్థలపురాణాలు, చరిత్ర జోడించి వ్యాఘ్రపాద, పతంజలి సూక్తులు, కర్ణాటక సంగీతం రుచిచూపిస్తూ ఈ సీరియల్‌లో నృత్య సర్వస్వాన్ని ఇమిడ్చి చూపించింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా నియమించ బడింది.న్యూఢిల్లీలోని ఇందిరా ప్రియదర్శిని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మ్యూజిక్ అండ్ డాన్స్ అనే సంస్థకు ఈమె డైరెక్టరుగా సేవలను అందించడం తో పాటు, ఢిల్లీలో నృత్య కౌస్తుభ కల్చరల్ సోసైటి యామిని స్కూల్ ఆఫ్ డాన్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి యువతకు భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో శిక్షణ అందించడంపై ప్రధానంగా దృష్టి సారించింది. ఫిలింస్ డివిజన్ ఆఫ్ ఇండియా 1971లో ఏల్చూరి విజయరాఘవ రావు సంగీత దర్శకత్వంలో "యామినీ కృష్ణమూర్తి" పై 20 నిమిషాల ఒక డాక్యుమెంటరీ సినిమా తీసింది. క్షీరసాగర మథనం నృత్య నాటికను భారత మలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ ముందు ప్రదర్శించి ఆయన నుండి ,"భామావేణీ" బిరుదును అందుకున్నది. అంతే కాక యామిని సేవలను గుర్తించిన ప్రభుత్వం 1968లో పద్మశ్రీ 2001లో పద్మ భూషణ్ 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలను ప్రదానం చేసింది. 2014లో మహిళా దినోత్సవం సందర్భంగా శాంభవి స్కూల్ ఆఫ్ డాన్స్ సంస్థ యామినికి నాట్య శాస్త్ర పురస్కారాన్ని అందించింది. 2017లో విశాఖపట్నంలో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ వారు ఈమెకు స్వర్ణకమలం బహూకరించి "నాట్య విద్యాభారతి" అనే బిరుదును ఇచ్చి సత్కరించారు. వివాహం చేసుకోకుండా అవివాహితగానే వుండి నాట్యరంగానికి తన పూర్తి జీవితాన్ని అంకితం చేసిన కళా తపస్వి నిగా గుర్తింపు పొందినది.

# 33వ డివిజన్ అభివృద్ధి కై నిర్లక్ష్యమా లేక వివక్షనా?

## 33 వ డివిజన్ లో అభివృద్ధి పనులు చేపట్టాలి.

## అదనపు కలెక్టర్ కోరిన మద్దెల దినేష్

## ఇంచార్జీ కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చిన మద్దెల దినేష్.




**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 33 వ డివిజన్ లో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ ఇంచార్జీ కమీషనర్ కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం ఇంచార్జీ కమీషనర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రామగుండం నగర పాలక సంస్థలోని 33వ డివిజన్ పూర్తిగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి ఎక్కడ చూసినా సమస్యలు పుట్టగొడుగుల్లాగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా డివిజన్ లో రోడ్లు పూర్తిగా చెడిపోయి అస్తవ్యస్తంగా తయారయ్యాయని, అసలు రామగుండం నగరపాలక సంస్థలోని 50 డివిజన్ల లో 33 వ డివిజన్ ఉందా లేదా అనే అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. స్థానిక కార్పొరేటర్, మరియు నగర పాలక సంస్థ అధికారులు ప్రజా సమస్యలు పట్టించుకోరని, వారు డివిజన్ సమస్యలు ఏనాడు పట్టించుకోరని, కేవలం స్వార్థపూరిత పనులు చేసుకోవడానికే ఉన్నారని ఆయన ఆరోపించారు. అసలు 33వ డివిజన్ అభివృద్ధి చేయటమంటే ఎందుకు అంత నిర్లక్ష్యమా? లేక వివక్షనా? అని అర్థం కాని పరిస్థితి ఉందని కమీషనర్ కు ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు. 33వ డివిజన్ బార్డర్ లో ఉన్న రోడ్డు అనేక సంవత్సరాలుగా నిర్మించక పోయేసరికి డ్రైనేజ్ కోసం తవ్వి కుండీలను పెద్దగా ఏర్పాటు చేసి, రహదారి లేనందున స్థానిక డివిజన్ ప్రజలు రోడ్డులో నడవడానికి వాహనదారులు వెళ్ళడానికి, అనేకసార్లు రోడ్డుపైన పడి గాయాలపాలై ఆసుపత్రుల పాలవుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ బార్డర్లోని 14-3-12 ఇంటి నంబర్ నుండి 14-3-121 ముందు పది ఫీట్ల వెడల్పుతో సుమారు 400 మీటర్ల రోడ్డు వెంటనే వేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నానని ఆయన అన్నారు. అదే విధంగా డివిజన్ లో మరో గల్లీలో డ్రైనేజ్ కోసం అని త్రవ్వి మంచిగా ఉన్న రోడ్డును పూర్తిగా చెడగొట్టి ఇప్పటికీ రోడ్డు వేయకుండా, స్థానిక ప్రజలు వర్షాకాలం వస్తే చెప్పుకోలేని ఇబ్బందులు పడుతున్నారని ఇండ్లలోకి నీళ్లు వస్తున్నాయని కనుక 14-2-238 నుండి 14-2-196 వరకు కేవలం మూడు ఫీట్ల నుండి ఐదు ఫీట్ల వెడల్పు రెండు వందల మీటర్ల వరకు నూతన రోడ్డు నిర్మించాలని ఆయన కమీషనర్ ను కోరారు. అదే విధంగా పరుశురాం నగర్ లో కూడా చిన్న చిన్న రోడ్లు 14-5-448 నుండి 14-5-471 వరకు 14-5-17 నుండి 14-5-59 వరకు రోడ్డు వేయాలని పేర్కొన్నారు. సింగరేణి కమ్యూనిటీ హాల్ ముందు గల ఖాళీ స్థలం ప్రజల సౌకర్యార్థం కొరకు పార్కును నిర్మించి, అందులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయించాలని, అదేవిధంగా పరశురాంనగర్ నుండి ఫైవింక్లైన్ వెళ్లే రహదారి వెంట స్ట్రీట్ లైట్స్ ఉన్నప్పటికీ వాటికి అడ్డుగా -పెద్ద పెద్ద చెట్లు ఉండడంతో వెల్తురు రాకపోవడంతో రహదారి వెంట వెళ్లే వాహనదారులకు చీకటితో ప్రమాదాలు జరుగుతున్నాయని, నగరపాలక సంస్థ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కు తెలియజేస్తే మాకు సంబంధం లేదని చెబుతూ, సింగరేణి యాజమాన్యం చేస్తుందని ఉచిత సలహాలు ఇస్తూ, నిర్లక్ష్య సమాధానాలు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. 5-ఇంక్లైన్ సమీపంలోని మజీద్ కాంప్లెక్స్ సమీపంలోని పోచమ్మ గుడి ప్రక్కన శిధిలావస్థకు చేరిన కల్వర్టును త్వరితగతిన పునర్నిర్మాణం పనులు ప్రారంభించాలని ఆయన కోరారు.

# అమిత్ షా వ్యాఖ్యలు సరికాదు

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా.. ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

## కేంద్ర ప్రభుత్వం అమిత్ షాను.. మంత్రివర్గం నుండి వెంటనే తొలగించాలి .

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్.





**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, అమిత్ షా ను కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ మంగళవారం జరిగిన పార్లమెంటు, రాజ్యసభ సమావేశాల్లో రాజ్యంగం 75వ వార్షికోత్సవం, జమిలి ఎన్నికలపై అమిత్ షా ప్రసంగం చేస్తూ ఇటీవల అందరికీ అంబేద్కర్ పేరు ఉచ్చరించడం ఫ్యాషన్ అయిపోయిందని, అంబేద్కర్ బదులు దేవుడిని తలుచుకొని ఉంటే స్వర్గంలో చోటు దక్కేది అని వ్యంగ్యంగా మాట్లాడడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అమిత్ షా కి రాజ్యాంగంపై నమ్మకం లేదని, వారు మనుస్మృతి గురించి మాట్లాడుతుంటారని విమర్శించారు. అమిత్ షాకు మద్దతుగా ప్రధాని మోడీ ఆరు పోస్టులు పెట్టారని, అంత అవసరం ఏముందని ప్రశ్నించారు. ఎవరైనా అంబేద్కర్ గురించి తప్పుగా మాట్లాడితే, అలాంటి వ్యక్తిని కేబినెట్ నుంచి తొలగించాలి, కానీ వారిద్దరూ స్నేహితులు కనుక ఒకరి పాపాలకు మరొకరు మద్దతు ఇస్తున్నారని అన్నారు. అమిత్ షా కు ఎంత ధైర్యం. భారత రాజ్యాంగ సృష్టికర్త. డాక్టర్ అంబేద్కర్ నే అవమానిస్తారా?.. దేశ ప్రజలకు అమిత్ షా బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సిందేనని అన్నారు.. కేంద్ర ప్రభుత్వం వెంటనే అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని. డిమాండ్ చేశారు. ఈ భూమి ఉన్నంత కాలం డాక్టర్ అంబేద్కర్ ఈ దేశ ప్రజలకు ప్రజలకు స్ఫూర్తిదాత అని కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశ ప్రజలకు పవిత్ర గ్రంథం తో సమానమని, ఆయన గురించి అంత అవమానకరంగా మాట్లాడిన అమిత్ షాతో దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పించకపోతే దేశ వ్యాప్తంగా ప్రజా సంఘాలు ఆందోళనలకు ఉద్యమాలకు దిగుతాయని హెచ్చరించారు. .

# చర్యలు తీసుకోవాలి

## - జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డికి వినతి

## బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్.


**అగ్ని ధార న్యూస్. డిసెంబర్ 19. :** జైపూర్ మండలంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని జైపూర్ మండల తహసిల్దార్ వనజ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన,బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.

డిటిసిపి లేకుండా నాలా కన్వెన్షన్ చేయకుండా వ్యవసాయ భూములను అక్రమ లేఅవుట్లు చేస్తూ... గజాల్లో అమ్ముతూ,లక్షల్లో అర్జిస్తూ, రైతులను కొనుగోలుదారులను మోసం చేస్తున్నారని, రాజేంద్రప్రసాద్ అన్నారు.తహసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ భూములను గుంటలు ఎకరాల్లో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా,రియల్ ఎస్టేట్ వ్యాపారులు గజాలలో రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్నారు.

డిటి సిపి అనుమతులు లేని అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని, ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అన్నారు.జైపూర్ మండల తహసిల్దార్ అక్రమ వెంచర్లు అక్రమ రిజిస్ట్రేషన్ లపై చర్యలు తీసుకోని ఎడల జిల్లా కలెక్టర్ మరియు సిఎస్ దృష్టికి తీసుకుపోతానన్నరు.

# కాంగ్రెస్ పాలనలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

## పీఏసీఎస్ డైరెక్టర్ జగన్ గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** బడుగుబాలహీన వర్గాల పేదలకు కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్లు అని ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పీఏసీఎస్ డైరెక్టర్ జగన్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను గురువారం మాడ్గుల మండలంలోని అందుగుల గ్రామం లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశానుసారము పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తో కలిసి సర్వే చేపట్టడం జరిగింది.సింగల్ విండో డైరెక్టర్ జగన్ గౌడ్ మాట్లాడుతూ, ఇల్లు లేని నిరుపేదలు ప్రజా పాలనలో సమర్పించిన దరఖాస్తు ఆధారంగా కార్యదర్శి ఇందిరమ్మ యాప్ ద్వారా సర్వే చేపట్టడం జరుగుతుందని, ఇందిరమ్మ పథకం కింద పూర్తి సాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్ళను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బుర్రి మైబయ్య, బుర్రి గంగయ్య , బైకని మల్లయ్య, ఊరే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


# వెల్జాల్ గ్రామాన్ని మండల కేంద్రము గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కి వినతి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం లోని వెల్జాల గ్రామాన్ని నూతన మండలం గా ఏర్పాటు చేయాలని వెల్జాల్, వెంకటాపూర్, చౌదర్ పల్లి, మాదాయ పల్లి, అంతారం, జూలపల్లి, చంద్రధాన, సంగాయ పల్లి, గ్రామాల నాయకులతో కలిసి స్థానిక శాసన సభ్యులుఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, శ్రీనివాస్ మూర్తి, అంబాజీ, మాజీ సింగల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్, అజీజ్, సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, చెన్నారెడ్డి, అశోక్ బాబు, ఎస్ శ్రీనివాసులు, ఎండి రహీం, రాజేందర్ రెడ్డి, రవి కిరణ్ రెడ్డి, పబ్బతి వెంకటయ్య, కృష్ణయ్య గౌడ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు, అరిప్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్బాస్, యువ నాయకులు, వద్దే రాజు, చింతకాయల లక్ష్మణ్, పులిజాల విష్ణు, మిడత రమేష్, పద్ధతి రాజు, వాన రాసి,తది తరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలంలోని అంతారం గ్రామానికి చెందిన సౌద మౌని వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ హైదారాబాద్ లోని గాంధీ హాస్పిటల్లో మరణించడం జరిగింది. ఇ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి పట్ల సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి 3000/-రూపాయలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానం.



## అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి..

## రాజ్యాంగ నిర్మాతను బీజేపీ ప్రతి సారి హేళన చేస్తోంది.

## అమిత్ షా పై చర్యలు తీసుకునేంత వరకు కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది.

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజు ఠాకూర్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** లోకసభ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా డా. బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో, రాష్ట్ర మంత్రులతో మరియు సహచర ఎమ్మెల్యేలతో, ఎమ్మెల్సీలతో కలిసి నిరసన కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు

# అధికారులు,యూనియన్ నాయకుల తో...సమీక్ష సమావేశం




**%అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం డిసెంబర్ 19. :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని, కాన్ఫరెన్స్ హాల్లో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్ అధ్యక్షతన సీ.ఎం పి.ఎఫ్ రీజినల్ కమిషనర్-1 హరి పచౌరిచే,మందమర్రి ఏరియ యూనియన్ నాయకులు మరియు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్త పెన్షన్ క్లెయిమ్స్,ప్రావిడెంట్ ఫండ్, సీ.ఎం.పి.ఎ.ఫ్ (భవిష్య నిధి),తదితర అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,డీజీఎం ఎఫ్ %ఉ% ఎ ఆర్ వి ఎస్ ఆర్ కే ప్రసాద్,డివైపిఎం ఎండి ఆసిఫ్,యూనియన్ నాయకులు,అన్ని గనుల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# కేసుల నుండి తప్పించుకోవడానికే.. ఆత్మహత్య యత్నం

## - మందమర్రి ఎస్సై



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం డిసెంబర్ 19.** మందమర్రి పట్టణానికి చెందిన చెంచు కాలనీకి విద్యానగర్ కు చెందిన,నలుగురు యువకులు,సూసైడ్ చేసుకుంటూ.. వీడియో తీసి, ఆ వీడియో పెట్టడం జరిగినది.ఎటువంటి వేధింపులు చేయలేదని ఎస్సై, రాజశేఖర్ తెలిపారు. నలుగురు యువకులు సూపర్ వాష్ మాల్ విషయం తాగి ఆత్మహత్యయత్నం చేసిన విషయం తెలిసిందే. వారిని హాస్పిటల్లో మెరుగైన వైద్యం కొరకు, చేర్పించడం జరిగినది. మందమర్రి ఎస్సై మాట్లాడుతూ...తదుపరి కేసుల నుండి తప్పించుకోవడానికి, అదేవిధంగా పోలీసుల మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి,ఆత్మ హత్య ప్రయత్నం చేశారని, ఆరోపించారు.ఆ నలుగురు యువకులపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని తెలిపారు.

# నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

## - డి ఎం శ్రావణ్ కుమార్



**అగ్నిధార న్యూస్ మంథని :**ప్రయాణికుల నుండి సలహాలు, సూచనల కోసం డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు చేపట్టనున్నట్లు పెద్దపల్లి జిల్లాలోని మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలు, సలహాలు, సూచనలు, ఇంకా ఏ ఇతర అంశాలైన కూడా తెలియజేయవచ్చునని డిఎం శ్రావణ్ కుమార్ తెలిపారు.ఆర్టీసీ ప్రయాణికులు,ఈ సదవకాశాన్ని వినియోగించుకోవడం కోసం 7382825923పోన్ నెంబర్ ను సంప్రదించాలని డిఎం తెలిపారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీపీ





## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి.

## పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి.

## రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ .

**అగ్నిధారన్యూస్,( రామగుండం):** వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండం సర్కిల్ ఆఫీస్, రామగుండం పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ గురువారం తనీఖీ చేసారు. తనీఖీ లో భాగంగా రామగుండం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ కమిషనర్ డిసిపి , ఎసిపితో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు .అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును,రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు ,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు పోలీస్ కమిషనర్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్టే షన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. వారి తో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐకి, సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖిల్లో పెద్దపల్లి దికిపిఒ చేతన ఐపిఎస్.,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్,రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్ ,రామగుండము ఎస్ఐ సంద్యారాణి ,ఎన్టిపిసి ఎస్ఉ ఉదయ్ కిరణ్ ,అంతర్గం ఎస్ ఐ వెంకట్ ఉన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** ఆర్యవైశ్య సంఘం మహాసభ కల్వకుర్తి నియోజకవర్గం 2025 నూతన క్యాలెండర్ ను జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణకు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరు రమేష్ బాబు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో, శ్రీధర్, రమేష్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా దిష్టి బొమ్మ దగ్నం చేసిన కాంగ్రెస్ నాయకులు



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగా నిర్మాత అయినటువంటి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని కించపరిచే విధంగా మాట్లాడడం వారి విజ్ఞతకు వదిలేస్తున్నానని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం ప్రకారం ఈరోజు వాళ్ళు ఉన్నతమైన పదవిలో కూర్చుని అలా మాట్లాడడం సరికాదనీ వెంటనే తన మాటలను వినికి తీసుకోవాలని ఆయన కోరారు అనంతరం తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన తెలుపుతూ అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది .కిసాన్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి , డిసిసి జిల్లా అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గుప్తా తాలూకా సోషల్ మీడియా ఇంచార్జ్ మరియు మార్కెట్ డైరెక్టర్ ఎండి అజీమ్ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ గౌడ్ ,చంద్రధన, మాజీ ఎంపిటిసి రాములు , రాంపూర్ గ్రామం మాజీ ఎంపిటిసి తిక్కల వెంకటయ్య , దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ డేవిడ్, కాకి కృష్ణ , తుమ్మ నరసింహా, యాదగిరి, శీను, మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ, గిరిజన సంఘాల పోరాటంతోనే లగచర్ల రైతులకు బెయిల్



ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** బీఆర్ఎస్ పార్టీ, గిరిజన సంఘాల పోరాట ఫలితంతోనే ఈరోజు లగచర్ల రైతులకు బెయిల్ మంజూరు అయ్యిందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో నవంబర్ 11న ఫార్మా విలేజ్ పేరుతో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు భూసేకరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ కోసం లగచర్ల వెళ్లిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అధికారులపై దాడి చేశారన్న అభియోగాల కేసులో అరెస్టయి, జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పాటు 24 మంది రైతులకు నాంపల్లి స్పెషల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పుని గౌరవిస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీ, గిరిజన సంఘాల పోరాటంతో దాదాపుగా 40 రోజుల తర్వాత రైతులకు బెయిల్ మంజూరైనందుకు దశరథ్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. అమాయకపు గిరిజనులను చూసుకుని దౌర్జన్యంగా వాళ్ల భూములు లాక్కొని అల్లుడికి కట్టబెడదామని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేశారని ఫైర్ అయ్యారు. ఓ పక్క రైతులను జైల్లో వేసుకుంటూ మరోపక్క రైతు పండగ చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన జోష్యం చెప్పారు.

# ఘనంగా ఆర్యజనని కార్యక్రమం



**%అగ్నిధార న్యూస్(సంగారెడ్డి జిల్లా)** జహీరాబాద్ నియోజకవర్గం స్థానిక బసవ ఫంక్షన్ హాల్ జహీరాబాద్ పట్టణంలో ఇంపాక్ట్ ఆర్గనైజింగ్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆర్యజనని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజంలో రేపటితరం ఆరోగ్యవంతంగా ఉండాలనే సంకల్పంతో రామకృష్ణ మఠం వారి అనుబంధ సంస్థ అయిన ఆర్యజననివారు గర్భిణి స్త్రీలు ఏవిధంగా పోషకాహారం తీసుకోవాలని ఏవిధమైనటువంటి వ్యాయామాలు చేయాలని ఎంత సమయం విశ్రాంతి తీసుకోవాలని వికాసవంతమైన బిడ్డల జననానికి, రకరకాల ఆహార నియమాలను ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి ప్రముఖ గైనకాలాగిస్ట్ డా. కె జానకి ప్రముఖ జనరల్ ఫిజిసియన్ డా. ఎల్గోయి రాహుల్ తెలియజేశారు. అదేవిధంగా ఆర్యజనని సంస్థ వారు మంచి పోషకవిలువలతో కూడినటువంటి న్యూట్రిషన్ కిట్ ను గర్భిణి స్త్రీలకు అందజేశారు. యోగ మంచి ,సంకీర్తనలు,ధ్యానం, చిరువ్యాయామలు చేస్తే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా పుడుతారని సంస్థవారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.మారుతి రావ్ పాటిల్, డా.పెద్దగొల్ల నారాయణ, సిడిపిఓ అంజమ్మ, అన్వేష్, శివశేఖర్, దశరథ, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, మరియు వశిష్ట డిగ్రీ కళాశాల విద్యార్థులు వాలంటైర్లు గా ఫహిం, నితీష్, విశాల్,మిథున్, మనిషా అంజలి సరస్వతీ, మరియు జహీరాబాద్ పట్టణ పరిసర ప్రాంత వివిధ గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న కమాన్ పూర్ లో ఉచిత వైద్య శిభిరం..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** ఈ నెల 21న కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంగడి బజారులో పర్వాన్ మెడికేర్ ఆసుపత్రి కరీంనగర్ వైద్య బృందం చే ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని బీజేపీ సీనియర్ నాయకులు మచ్చగిరి రాము తెలిపారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో గురువారం ఉచిత మెగా వైద్య శిభిరానికి సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ఉచిత మెగా వైద్య శిభిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, 2 డి ఈకో పరీక్షలు చేయబడుతుందని వెల్లడించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వర వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జంగపెల్లి అజయ్, ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థపక అధ్యక్షులు జంగపెల్లి శ్రీనివాస్, బీజేపీ నాయకులు మల్యాల అరుణ్ కుమార్, కొయ్యడ సతీష్ పాల్గొన్నారు.

# లేడీస్ క్లబ్ మహిళలకు ఆటల పోటీలు.



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఎ క్లబ్ నందు మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలను లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకరరావు, శ్రీమతి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రారంభించారు.వీటిలో భాగంగా మహిళలకు బాల్ ఇన్ ద సర్కిల్, బాంబింగ్ ద సిటీ,రోలింగ్ బాల్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని ఇలాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈ నెల 23న సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు.సింగరేణి దినోత్సవ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి హరిణి,లేడీస్ క్లబ్ కమిటి సభ్యులు కోమలి,ప్రసన్న, లావణ్య,సేవా కోఆర్డినేటర్ సుధాకర్,నిర్వాహకులు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు.



**అగ్నిధార(రామగిరి మండలం) :**ఎద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జి.యం. కార్యాలయం నందు రామగుండం అర్జీ త్రీ మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలను ఎస్వోటు జి.యం గుంజపడుగు రఘుపతి ప్రారంభించారు. వీటిలో భాగంగా మహిళా ఉద్యోగులకు బాల్ ఇన్ ద సర్కిల్,బాంబింగ్ ద సిటీ,రోలింగ్ ది బాల్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళా ఉద్యోగులకు ఈనెల 23 న సాయంత్రం 6 గంటలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు.సింగరేణి దినోత్సవ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,డిపియం గుర్రం శ్రీహరి,సేవా కోఆర్డినేటర్ సుధాకర్, నిర్వాహకులు నరసింహ రెడ్డి,నాగరాజు,రవి, తదితరులు పాల్గొన్నారు.

# పాలనమీద పట్టు లేదు

## రైతుమీద ద్యాస లేదు

## మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**వనపర్తి జిల్లా కేంద్రం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీపై మీడియా సమావేశం గురువారం నిర్వహించారు మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాట్లాడుతూఈ ప్రభుత్వని కి పాలనపై పట్టు లేదని రైతులపై ధ్యాస అసలు లేదని మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారనిఆయన అన్నారు.రైతు రుణమాఫీ గురించి రేవంత్ రెడ్డి ఏ నియోజకవర్గానికి వెళ్ళిన రైతు రుణమాఫీ విషయంలో ఎవరైనా రైతులు రుణం తీసుకొని వారు ఉంటే కచ్చితంగా మేము రైతు రుణమాఫీ మొదటి ప్రాధాన్యతగా మాఫీ చేస్తామని రైతులను నమ్మించి పెద్ద ఎత్తున ఓట్లు వేయించుకోవడం జరిగింది అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూడా ఈ నియోజకవర్గానికి వెళితే అక్కడ ఉన్న దేవుళ్ళ మీద ఓట్లు వేసి కచ్చితంగా రుణమాఫీ చేస్తామని రైతులను ప్రభుత్వం వచ్చి కొన్ని రోజులే అయింది అని ప్రజలను నమ్మించి కోట్లు వేయించుకున్నారు తర్వాత రుణమాఫీ గురించి మర్చిపోయి వాళ్ళ రుణమాఫీ చేయడానికి వాళ్ళ ఎంచుకున్న ప్రక్రియనే తప్పు వనపర్తి నియోజకవర్గం లో రైతుబంధు తీసుకున్నా రైతులు దాదాపు 90 వేల మంది ఉన్నారు 90000 మంది రైతులకు రైతుబంధు మొత్తం కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని సీజన్లో కలిపి 907 కోట్ల రూపాయలు రైతుబంధు రూపంలో చెల్లించడం జరిగింది. దాదాపు 93 వేల మంది రైతులకు రైతుబంధు వస్తుంటే దాంట్లో కనీసం 80శాతం మంది అయినా బ్యాంకులో కెళ్ళి రుణాలు తీసుకుంటారు అంటే దాదాపు 72,000 మంది రైతులు బ్యాంకుల నుండి రుణాలు తీసుకుంటారు అర్హులను ఏ విధంగా ఎంపిక చేసి దానిలో భాగంగా చేసింద్రు ఆ విధానమే తప్పు ఆ రైతుబంధు తీసుకున్న ప్రతి రైతు రుణం తీసుకుంటారు కొంతమంది అనివార్య కారణాలవల్ల 20 శాతం మంది రుణాలు తీసుకోకపోయినా దాదాపు 70000 మంది రైతులు రుణాలు తీసుకున్నా రైతులు ఉంటారు నియోజకవర్గంలో మొత్తం రుణమాఫీ కింద అర్హులను ప్రభుత్వం సెలెక్ట్ చేసింది 43, 601 మందిని సెలెక్ట్ చేశారు మిగతా సగం మంది ఏమైపోయింద్రు ఎక్కడ ఉన్నారని ఏ ముఖ్యమంత్రి మంత్రి చెప్పదని అదేవిధంగా లక్షలోపు ఉన్నవాళ్లు వ్యవసాయ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు అర్హులైన రైతులు 30,136మంది రైతులు ఉన్నట్లుగా గుర్తించారు ఇప్పటివరకు రుణమాఫీ వచ్చిన రైతులు 20307 మందికి రుణమాఫీ జరిగింది ఇంకా 9829 మంది ఇంకా మిగిలి ఉన్నారు వనపర్తి నియోజకవర్గం లో మొత్తం 43601 మంది ఉంటే 28 406 మందికి రుణమాఫీ అయింది ఇంకా 15 వేల195 మందికి రుణమాఫీ కాలేదు పాలకులు మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని పాలకులకు పాలన మీద పట్టు లేదని ఎద్దేవా చేశారు ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ తోపాటు మాజీ ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులుఉన్నారు.

# చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా జి. చిన్నా రెడ్డి




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** డిసెంబర్ 17 నుండి 19 వరకు నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ క్రీడల ముగింపు కార్యక్రమం గురువారం స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించగా జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే జీవితంలో రాణిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడని, వనపర్తిలోనే విద్యాభ్యాసాలు పూర్తి చేసి ఇక్కడే ఇదే మైదానంలో ఆటలు ఆడుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉంటూ హైదారాబాద్ లోని హెచ్.ఆర్.డి. క్యాంపస్ లో క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసుకొని పక్కనే ఫుట్బాల్ మిదానం ఏర్పాటు చేయించి ప్రతి రోజూ గంట సేపు ఫుట్బాల్ ఆడుతారని దీనిని బట్టి ముఖ్యమంత్రి క్రీడలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తారో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సైతం వనపర్తి జిల్లా వాసి అని చెప్పారు. వనపర్తి జిల్లాలో అనేక విద్యాలయాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఉద్బోధించారు. ఇప్పుడు క్రీడలు నిర్వహిస్తున్న క్రీడా ప్రాంగణం ఒకప్పుడు చవుడు భూమిగా ఉండేదని క్రీడా మైదానం తీర్చిదిద్దడంలో తనవంతు పాత్ర సైతం ఉందని తెలిపారు. జిల్లాలో విద్యా వికాసానికి తనవంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ కు నెల రోజుల నుంచి సన్నాహకాలు చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నేడు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మొత్తం 36 క్రీడా విభాగాల్లో క్రీడలు నిర్వహించగా 3600 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు డిసెంబర్ 27 నుండి రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో పాల్గొనేటప్పుడు ఒక వ్యక్తిగా కాకుండా తాను వనపర్తి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం మరచిపోవద్దని గుర్తుచేశారు. రాష్ట ప్రాథయిలో మంచి ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. ఓడిన వారు కృంగిపోకుండ మరింత పట్టుదలగా ఆడి గెలుపొందాలని ఉద్బోధించారు. అనంతరం క్రీడల్లో మొదటి, రెండవ, తృతీయ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, కప్ లు బహుకరించారు. జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జి.పి. కిరణ్, డి.పి ఆర్. ఒ సీతారాం, వ్యాయామ ఉపాద్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలి...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సంక్రాంతి కంటే ముందు మహిళలకు వ్యాపార నైపుణ్యంపై 2 రోజులు వర్క్ షాప్ నిర్వహించాలి**

**మహిళా మార్ట్, మహిళ శక్తి అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం :** వ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా మార్ట్, ఇందిరా మహిళ శక్తి అమలుపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలతో సమన్వయం చేసుకుంటూ స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే సామాగ్రిలను అమ్మేందుకు మహిళా మార్ట్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని, స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే ప్రొడక్ట్ ప్యాకింగ్, వాటికి బ్రాండింగ్ కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు.

మహిళా మార్ట్ లో విక్రయించే సామాగ్రి నాణ్యతతో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వివిధ స్వశక్తి సంఘాల మహిళలు తయారు చేసే వస్తువులు విక్రయించే విధంగా మహిళా మార్ట్ తయారు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకంగా తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి క్రింద మండలాల్లో వ్యాపారాలు నిర్వహించే మహిళా సంఘాలకు వ్యాపార విస్తరణ, లాభార్జనపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సంక్రాంతి కంటే ముందు మన జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా యూనిట్లు ఏర్పాటు చేసిన 300 మహిళలకు అకౌంటింగ్ , వ్యాపార నైపుణ్యాలపై రెండు రోజుల పాటు అవగాహన కల్పించాలని అన్నారు.

మహిళా శక్తి యూనిట్ లో గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచనా సరళి వచ్చే విధంగా వర్క్ షాప్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు.

వ్యాపారాలు చేసే సమయంలో ఎటువంటి అనుమతులు తీసుకోవాలి, పన్నులు ఎలా చెల్లించాలి మొదలు అంశాలు కూడా మహిళలకు వివరించాలని అన్నారు. తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు తెలియజేయాలని అన్నారు.

మండలాల్లో బాగా నడవని యూనిట్లను గుర్తించి వాటిని బాగు చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ఇలాంటి అంశాలపై ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. గ్రామ స్వభావం ఏంటి, ఎటువంటి సామాగ్రి కొంటారు వంటివి ఆలోచించి వ్యాపారం చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో డి.ఆర్.డి. ఓ. సన్యాసయ్య, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# గాయత్రి విద్యానికేతన్ లో సంగీత విభావరి







**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో గురువారం రోజు హార్ట్ బీట్ ఫౌండేషన్ ఫర్ ది విజువల్లీ ఇంపైర్డ్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ.... అన్ని అవయవాలు సరిగా ఉండి కూడా జీవితంలో ఏమీ సాధించలేని వారికన్నా, చూపు లేకున్నా ఆత్మవిశ్వాసంతో తమ కళను సాకారం చేసుకునే దిశగా సాధన చేసి తమ అద్భుతమైన గాత్రంతో పాటలు పాడడం, మిమిక్రీ చేయడం, విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విషయాలు చెప్పడం నిజంగా అభినందనీయం అన్నారు. స్వయంగా అంధుడైన నిర్వాహకులు కేవలం తన కోసమే ఆలోచించకుండా , ఇతరులపై ఆధారపడకుండా ఎంతో మంది అంధులకు సహాయం చేస్తూ వారి జీవితాలకు వెలుగును ఇచ్చే దిశగా కృషి చేస్తున్న హార్ట్ బీట్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి సంస్థకు చేయూతగా మన పాఠశాల విద్యార్థులు కూడా తమకు తోచినంతగా విరాళాలు సేకరించి వారికి అందించాల్సిందిగా విద్యార్థినీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ విభావరిలో గాయనీ గాయకులు పాడిన పలు పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లలంతా చప్పట్లతో గాయకులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం, ఫౌండేషన్ నిర్వాహకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.**

## దుర్గ దేవి అమ్మ వారి వార్షికోత్సవనీ

**గోదావరిఖని:** గోదావరిఖనిలోని 1,3 ఇంక్లైన్ నందు శ్రీ దుర్గ దేవి అమ్మ వారి వార్షికోత్సవాల సందర్భంగా గురువారం నాడు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ఆర్జీ-1 ఏరియా జిఎం లలిత్ కుమార్ , సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజకార్యక్రమాన్ని నిర్వహించి ఉద్యోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ జిడికే 1,3 ఇంక్లైన్ నందు కొలువైన శ్రీ దుర్గ దేవి అమ్మవారు చల్లని దీవెనలతో అధికారులు అందరిమీదా కృప కటాక్షాలు ఉండాలని తెలిపారు.. ఇదే స్ఫూర్తితో అందరూ కలిసికట్టుగా ఐక్యతగా ఉంటూ కలిసి పనిచేసే సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్క ఉద్యోగిపై ఉండాలని అదేవిధంగా సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏజంట్ 1 గ్రూఫ్ రమేష్, దాసరి వెంకటేశ్వర్ రావు, చంద్ర శేఖర్, నాగేశ్వర్ రావు, చిలక శ్రీనివాస్, ఏఐటీయుసి నాయకులు స్వామి, మడ్డి ఎల్లయ్య, ఆరేల్లి పోషం, డిజియం పర్సనల్, కిరణ్ బాబు, మేనేజర్ రమేష్,, పర్సనల్ అధికారులు రవీందర్ రెడ్డి, సారంగపాణి హనుమంత రావు,శ్రవణ్ కుమార్, ఇక్బాల్ షరీఫ్ అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.


## సింగిల్ ఎంట్రీ విధానంలో టోల్ ఛార్జీల బాదుడు రద్దు చేయాలి.

రాష్ట్రంలో 65 టోల్ ప్లాజాల వద్ద సింగిల్ ఎంట్రీ విధానంతో వాహనదారులపై పెరిగిన అదనపు టోల్ రుసుముల భారాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. కాంట్రాక్టర్లకు టోల్ పేరుతో కట్టబెడుతున్నా రోడ్ల నిర్వహణ నాసిరకంగా ఉంది. దీనికితోడు ఆర్&బి రోడ్లపై కూడా టోల్ ప్రవేశ పెడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇది పెనుభారం అవుతుంది. ఈ మొత్తం టోల్ విధానాన్ని సమీక్షించి తక్షణం భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తున్నది. రాష్ట్రంలో మొత్తం 69 టోల్ ప్లాజాలు ఉంటే, వాటిలో 65 టోల్ ప్లాజాలలో సింగిల్ ఎంట్రీ విధానం తీసుకువచ్చి రోజులో ఎన్నిసార్లు తిరిగితే అన్నిసార్లు టోల్ రుసుములు పూర్తిస్థాయిలో వసూలు చేసి వాహనదారులపై కేంద్రప్రభుత్వం భారం మోపుతున్నది. ఈ విధానం వలన అద్దె వాహనాలు నడుపుకునేవారిపై తీవ్ర ప్రభావం పడి జీవనోపాధిని కోల్పోయే ప్రమాదం ఉంది. రవాణా ఛార్జీలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతాయి. దగ్గర దగ్గర రెండు నగరాల మధ్య తిరిగే డైలీ వాహనాదారులకు మోయలేని భారం ఇది.

ఉదా: గుంటూరు – విజయవాడ మధ్య గత సెప్టెంబరు వరకు ఒకకారు ఒకసారి వెళ్లి తిరిగివచ్చినందుకు రూ.160లు చెల్లించేవారు. ఒకసారి టోల్ చెల్లించిన తరువాత 24 గంటల్లో ఎన్నిసార్లు తిరిగినా రుసుము చెల్లించాల్సినవసరం లేదు. కాని కొత్త నిబంధనల ప్రకారం రూ.160లను రూ.240లకు పెంచారు. ఈవిధంగా రోజులో ఎన్నిసార్లు తిరిగితే అన్నిసార్లు రూ.240లు చెల్లించాల్సిందే. ఇదే విధంగా అన్ని రకాల వాహనదారులపై భారం పడుతుంది. సిఆర్‌డిఎ పరిధిలో టోల్ ప్లాజాలను ఎత్తివేయాలి.

## ఇందిరమ్మ మహిళా శక్తి' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్రం లోని మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరమ్మ మహిళా శక్తి' పథకం ప్రవేశ పెట్టిందని,దానిలో భాగంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లను జిల్లాలోని మైనార్టీ మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఆన్ లైన్ గడువు ఈ నెల 31 వరకు చివరి తేదీ అని మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.వసీమ్ కొరారు.




# కిరణ్ అబ్బవరం 'దిల్ రుబా' ఫస్ట్ లుక్ రిలీజ్

'క' సినిమాతో ఈ ఏడాది సూపర్ హిట్ అందుకున్నాడు యువ నటుడు కిరణ్ అబ్బవరం. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా.. రూ.50 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు కిరణ్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా' ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమా విడుదల తేదీతో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. అతడి కోపం.. అతడి ప్రేమ.. ప్రేమ చాలా గొప్పది కానీ అది ఇచ్చే బాధే భయంకరంగా ఉంటుంది అంటూ ఉన్న ఈ పోస్టర్‌లో కిరణ్ మాస్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ఈ సినిమాను ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు



## బాలకృష్ణ 'డాకు మహారాజ్' నుంచి సెకండ్ సింగిల్

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను కూడా అమెరికాలో నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే విడుదల తేదీ దగ్గరపడడంతో వరుస అప్‌డేట్స్ ఇస్తుంది చిత్రయూనిట్. ఇప్పటికే ఫస్ట్ సింగిల్ ది రేజ్ ఆఫ్ డాకు అనే పాటను విడుదల చేయగా.. యూట్యూబ్‌లో దూసుకుపోతుంది. అయితే తాజాగా రెండో సింగిల్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి చిన్ని అనే సెకండ్ సింగిల్‌ను డిసెంబర్ 23న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది.

# నో యాక్షన్.. నో రిలీజ్



టాలీవుడ్‌లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించిన ముంబై భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే ఒక లైలా కోసం, ముకుందా సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన ఈ భామ మరోవైపు తమిళం, హిందీ భాషల్లో కూడా సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతోంది. ప్రతీ ఏడాది చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉండే పూజాహెగ్డేకు 2024 మాత్రం మరిచిపోలేని సంవత్సరంగా మిగిలిపోతుందనే చెప్పాలి. ఎందుకంటే ఈ ఏడాది పూజాహెగ్డే నటిస్తోన్న ఒక్క సినిమా కూడా విడుదల కాలేదు. సల్మాన్ ఖాన్‌తో నటించిన కిసీ కా భాయ్ కిసీ కీ జాన్ 2023 ఏప్రిల్‌లో విడుదలైంది. అప్పటి నుంచి ఈ భామ నుంచి కొత్త సినిమా ఏం విడుదల కాలేదు. ఈ లెక్కన ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే పూజాహెగ్డేకు 2024 జీరో ఇయర్‌గా మిగిలిపోయిందనే చెప్పాలి. పూజాహెగ్డే ప్రస్తుతం దేవా, సూర్య 44, దళపతి 69 సినిమాల్లో నటిస్తోంది. దీంతోపాటు హాయ్ జవాని తో ఇష్క్ హెూనా హై సినిమాలో నటిస్తోంది. వీటిలో దేవా, సూర్య 44 పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. దళపతి 69, హాయ్ జవాని తో ఇష్క్ హెూనా హై షూటింగ్ దశలో ఉన్నాయి. 2020లో త్రివిక్రమ్-అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన అల వైకుంఠపురంలో సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఆ తర్వాత వచ్చిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రాధేశ్యామ్ బోల్తా కొట్టగా.. బీస్ట్ యావరేజ్ టాక్ తెచ్చుకుంది. మళ్లీ సూపర్ హిట్ కొట్టాలనే కసితో వరుస సినిమాలతో బిజీగా మారింది.



# వెంకీని ఫాలో అవుతున్న మీనాక్షిచౌదరి

## సూపర్ కూల్‌గా మీను ఫుల్ లిరికల్ వీడియో సాంగ్

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ కాంపౌండ్ నుంచి రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి వస్తున్నాం అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన మీను సాంగ్ ప్రోమో నెట్టింట చక్కర్లు కొడుతుండగా.. తాజాగా మేకర్స్ ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను లాంచ్ చేశారు. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో, ప్రణవి ఆచార్య పాడారు. మీనాక్షి చౌదరి వెంకీను ఫాలో అవుతూ సాగే ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. వెంకీ నుంచి అభిమానులు కోరుకునే ఎలిమెంట్స్‌తో సాగుతున్న ఈ సాంగ్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలువబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే సాంగ్ లాంచ్ చేయగా.. మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ దూసుకెళ్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com